بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly BADAR Qadian

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి: 8 సంచిక : 27

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

06 జులై 2023 క్రీ, శ. 17 జుల్ హజ్ 1444 హి,ఖ.

06 వఫా 1402 హి, శ.

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَرَحۡمَتِیۡ وَسِعَتۡ کُلَّ شَیۡءٍ ؕ

فَسَاَکۡتُبُہَا لِلَّذِیۡنَ یَتَّقُوۡنَ

وَیُؤۡتُوۡنَ الزَّکٰوۃَ وَالَّذِیۡنَ

ہُمۡ بِاٰیٰتِنَا یُؤۡمِنُوۡنَ (اعراف:157)

**అనువాదం: నా అనుగ్రహము ప్రతి దానిని ఆవహించియున్నది. కనుక నేను దానిని (అనుగ్రహమును) ధర్మమును అనుసరించు వారి కొరకు, దానములు (జకాత్) చేయువారికి, మా సూక్తులను విశ్వసించు వారి కొరకు అనివార్య మొనరింతును. (ఆరాఫ్ : 157).**

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ

وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

దేవుడు ఎప్పటి వరకైతే తనంతట తానే తన నిదర్శనములతో గుర్తింపబడడో, అప్పటివరకు మానవుడు తన శక్తి సామార్థ్యములతో సర్వాంతర్యామి అయిన ఆ దైవంను కనుగొనలేడు.

### హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారి ఉపదేశాలు:

గుర్తుంచుకొవలసిన విషయం ఏమనగా: వాస్తవాలతో, ఆధారలతో సమ్మేళనం చేసిన ఈ సంపూర్ణ గ్రంధము నుండి అల్లాహ్ అనుగ్రహం, కరుణలతో ఈ దాసుడే మసీహ్ మౌవూద్ అని కేవలం సాక్షాధారలతో నిరూపించడమే కాకుండ ఇస్లాం సజీవమైన, మరియు స్వఛ్ఛమైన ధర్మమని కూడ నిరూపించడం జరిగినది. బ్రాహ్మనుల వలే, ఆర్యులవలే మేము కూడ భగవంతుడు ఒక్కడే అని విశ్వాసించుతామని ప్రతిజాతి వారు తమనోటి వెంట సాక్షం ఇచ్చినప్పటికి ఆరాధ్యవాగ్ధాతలు మాత్రం పురాణములలో అణువణువును దైవత్వంలో భాగమని, ఇదే సృష్ఠి ఆదినుండి కొనసాగుచున్నదనే సాంప్రధాయమును కల్గి యుండిరి. అయినప్పటికి ఈ జాతులన్ని దేవుని ఉనికిపై విశ్వాసభరితమైన నిదర్శనమును చూపించలేవు. అంతేగాకా దేవుని దైవత్వంపై వీరికి మనస్పూర్తిగా నమ్మకం లేదు.*అందువలనే మేము కూడ భగవంతుడు ఒక్కడే అని విశ్వాసించుతాము అని వారు అను నది కేవలం ఒక ప్రకటణ మాత్రమే. కావున వారి ఈ ప్రకటణలు స్వఛ్ఛమైన ఆరాధనల స్థితిని వారి హృదయాలలో ఏర్పర్చలేవు. ఇలాంటి వారు దేవుడు ఒక్కడే అని విశ్వసించడం ఏమోగాని వాస్తవానికి వారికి దేవుని పైనే ఖఛ్ఛితమైన విశ్వాసం ఉండదు. పైగా వారి హృదయాలు అంధాకారంతో నిండి యున్నవి.

గుర్తుంచుకొవలసిన మరో విషయం ఏమిటనగా : దేవుడు ఎప్పటి వరకైతే తనంతట తానే తన నిదర్శనములతో గుర్తింపబడడో, అప్పటివరకు మానవుడు తన శక్తి సామార్థ్యములతో సర్వాంతర్యామి అయిన ఆ దైవంను కనుగొనలేడు. అదే విధముగా ఎప్పటివరకైతే దేవుడు తన స్వఛ్ఛమైన అనుబంధపు హస్తమును మనకు అందించడో అప్పటి వరకు మనము అతనితో స్వఛ్ఛమైన అనుబంధమును ఏర్పర్చుకోలేము. మరియు ఎప్పటివరకైతే అధ్వితీయుడైన దైవం నుండి ఒక తేజస్సు మన హృదయంలో ప్రవేశించదో అప్పటివరకు మన మదిలో గల అపవిత్రత దూరం కాజాలదు. కేవలం ఖుర్ఆన్ మజీద్‌ను అనుసరించడం వలనే ఆ అనుబంధము లభించునని నేను ప్రత్యక్ష సాక్షమును ప్రవేశ పెట్టుచున్నాను కావున వీక్షించుము. నేడు మరే ఇతర దైవ గ్రంధాలలో మనకు ఈ జీవనజ్యోతి లభించదు. ఆకాశం క్రింద స్వఛ్ఛమైన ఇష్టసఖుని రూపంను చూపించు గ్రంధము ఇది ఒక్కటే. అనగా పవిత్ర ఖుర్ఆన్.

నాజాతి ప్రజలు నాపై ఎన్ని విధాల అభాండాలు వేసినను నేను ఆ అభాండాలను పట్టించుకోను. ఒకవేళ నేను వాటికి భయపడి ఋజుమార్గంను వీడినచో అది చాలా దుర్మార్గమగును. దేవుడు ఒక వ్యక్తికి తానే స్వయంగా తన దివ్యదృష్ఠిని ప్రసాధించి, తానే స్వయంగా అతనికి మార్గదర్శనం చేస్తు, అతనికి తన సంభాషణలతో సత్కరించుచు, అతని సత్యత కొరకు వేల నిదర్శనములను చూపించినప్పుడు కేవలం వ్యతిరేకుల అభాండాలకు భయపడి తేజోవంతమైన సత్యనిదర్శనం నుండి ఆ వ్యక్తి తన ముఖం చాటు చేసుకోగలడని వ్యతిరేకులు ఎలా భావించుచున్నారు. అంతేగాకుండ వ్యతిరేకులు అంతర్గతంగా, బహిర్గతంగా నా లోపాలను అన్వేషించుచున్నప్పటికి నాకు ఎలాంటి అభ్యంతరము లేదు. ఎందుకనగా వారి అన్వేషణలో కూడ నా మహత్యమే బహిర్గత మగును. ఒకవేళ నాలో అనేక లోపాలు ఉన్నచో, అంతేగాక వారు నాగూర్చి ప్రకటించినట్లుగా నేను చేసిన వాగ్దానంను నెరవేర్చని వానిని, అసత్యడుని, మోసగాడిని, ఇతరుల ఆస్థిని కొట్టేసేవాడిని, అన్యాయంగా ఆర్జించేవాడినే, జాతిని చీల్చేవాడిని, అల్లకల్లోల స్థితిని సృష్ఠించే వాడిని, పాపిని, దురాచారిని, దేవునిపై విశ్వాసం లేని వాడిని, మంచివారి, మేలు కోరువారిపట్ల అసభ్య పధజాలం ఉపయోగించే వాడినే అయినచో, అంతేగాక నా వ్యక్తిత్వంలో చెడు, పోకిరితనం, తుచ్ఛకోరికలు ఉండి నేను కేవలం ప్రపంచమును మోసం చేయుటకే ఈ దుఖానంను కొనసాగించుచున్నచో, నవూజుబిల్లాహ్ మరల వారు నాగూర్చి తెల్పినట్లుగా నాకు దేవునిపై నమ్మకం లేనిచో, మరియు నాలో ప్రపంచములో గల చెడులన్ని ఉన్నచో, ఇలా అన్ని రకాలు దుష్ఠత్వంలు నాలో ఉన్నప్పుడు, ఇతరులపై నేను దౌర్జన్యం చేయుచున్నప్పుడు, అనేకుల సంపాధనను నేను తినుచున్నప్పుడు, దేవదూతల గుణం కల్గిన వారిని నేను అసభ్య పధజాలంతో గుర్తుచేసుకొనుచున్నచో, అందరికన్న ఎక్కువ మోసగాడిని నేనే అయినచో, చెడ్డవాడిని, దుర్మార్గున్ని, అసత్యకోరుడని నేనే అయినచో మరి దేవదూతల లక్షణం కల్గిన మీరు నాతో సత్య, అసత్య పోటిలలో పాల్గొనప్పుడు వ్యతిరేకులు ఓడిపోవుటలో గల రహస్యం ఏమిటో? నా నాశనం కొరకు ప్రార్ధనలు చేసిన మీరు ఎందుకు నాశనం అగుచున్నారు? నాపై అనేక కేసులు పెట్టినకూడ నేను వాటన్నింటిలో విజయం సాధించగా మరి ఆ కేసులలో మీరెందుకు ఓడిపోవుచున్నారు? కావున పై విషయాలకు సంబంధించిన కొన్ని నిదర్శనాలను ఈ గ్రంధములోనే పరిశీలించుము. వాస్తవానికి ఇలాంటి పోటీలు జరిగినప్పుడు నేనే నాశనం కావలసినది, నాపైనే పిడుగు పడవలసినది, అంతేగాక నేరస్థుడు ఎప్పటికి దైవం శత్రువు కావున అసలు పోటికియే నేను రాకుండ ఉండవలసినది. .. ( హఖీకతుల్ వహీ, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 2)

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

హజ్రత్ హుజైఫా రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా నేను ఇలా విన్నాను. హుజూర్ (స) ఇలా తెలిపారు. “ఒక వ్యక్తి మరణించాడు. నీవు ఏమి చేసేవాడివి? అని అతడిని ప్రశ్నించడం జరిగింది. అందుకు అతడు నేను ప్రజలతో వ్యాపారం చేసేవాడిని. ధనవంతులకు అవకాశాన్ని కల్పించే వాడిని. పేదవారిని క్షమించేవాడిని అని సమాధానం ఇచ్చాడు.

హజ్రత్ అబూ మసూద్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెలిపారు. నేను కూడ ఆ కథనాన్ని (హదీస్‌ను ) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పుచుండగా విన్నాను.

హజ్రత్ అబూహురైరహ్ రజియాల్లాహు అన్‌హు ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని తన ఒంటెను కొనుగోలు చేయమని విన్నవించు కున్నాడు. అందుకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని ఒంటెను కొనుగోలు చేయమని ఆదేశించారు. అప్పుడు అనుచరులు మనకు అతని ఒంటె కంటే ఉమర్ యొక్క ఒంటె చాలా తక్కువ ధరకు లభిస్తుంది అని విన్నవించు కున్నారు. అందుకు ఆ వ్యక్తి హుజూర్ (స)తో “ హుజూర్ (స) మీరు నాకు అధిక ధర ను చెల్లించినచో అల్లాహ్ కూడ మీకు అధిక సంపదను అందించును” అని అన్నాడు. అందుకు హుజూర్ (స) అతనికి ఆ మొత్తాన్నే చెల్లించండి. ఎందుకనగా ఉత్తమముగా వ్యవహరించు వారే ఉత్తములు అనబడుతారు అని తెలిపారు.

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించిరి; మన జమాఅత్ సభ్యులు కేవలం మాటలకే పరిమితం కాకుడదు. ఇది అసలు ఉద్దేశము కాదు. ఆత్మ సవరణ, సంస్కరణ అని వార్యము. ఈ ఆశయం కొరకే అల్లాహ్ తాలా నన్ను పంపెను. జమాఅత్‌లో ఆచరణాత్మక మార్పు కలుగవలెనని వారు ఆశించిరి. కేవలం మాటల వలరకే పరిమితం కాకుడదని వారు భోధించిరి. అనగా కేవలం నోటితో మాట్లడినచో సరిపోదు. తమ లాభమును చూసిన చోట తమ మాటను మార్చకూడదు.

ఆః హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన గుణగణాల మరియు ఆధ్యాత్మిక విప్లవంను పవిత్ర ఖుర్ఆన్ సంక్షిప్తంగా చిత్రికరించినది. మరియు వారిని విశ్వసించెవారు , వారి అంచులకు వినయ విధేయతలను, భోధించడమే కాకుండ వారిలో మానవత్వాన్ని సృష్టించి వారిని పై సూక్తికి అనుగుణముగా ఆచరణాత్మియులుగా తీర్చిదిద్దడం జరిగినది.

కావున ప్రతి ధయామయుడైన ధాసుడు గుర్తుంచు కొనవలసిన విషయం ఏమనగా తమలో బిధేయతను, గౌరవాన్ని కల్పించుకొని, అహంకారము నుండి పవిత్రడై యుండవలెను. ఎప్పుడైతే వారిలో ఇట్టి స్థితి నెలకొనునో, అప్పుడే వారు సమాజంలో ప్రేమను వ్యాపింపజేయు వారిగా, మరియు శాంతి ధూతలుగా నిర్ధారించ బడుదురు. వారిలో గల అట్టి విధేయత, గౌరవం మూర్ఖులు తప్పులు చేయు సమయంలో, మరియు అల్లకల్లోల స్థితులను సృష్టించు సమయంలలో వారికి మీకు శాంతి చేకూరుగాకా! అని సమాధానం ఇచ్చెదరు.

ఈ రమజాన్ మాసము ఎందుకనగా! దాసుడు అల్లాహ్ తాలా ప్రేమను హృదయములో కలిగి ఉండి, సంవత్సరమంతా లోపాలకు, పొరపాట్లకు పాల్పిడనను అతని పశ్చాత్తాపంను అల్లాహ్ తాలా స్వీకరించవలే నను ఉద్ధేశ్యముతో వచ్చినచో అల్లాహ్ తాలా పరుగెత్తి అతన్ని హత్తుకొనును. ఆః హ్రజత్ (స) ఇట్లు తెల్పినారు. ఎవరైన నాకు జానేడు సమీపమూనప్పుడు నేను గజము సమీపమవుతాను.

ఇదే అంశాన్ని గూర్చి హ్రజత్ ముస్మీహ్ మౌవూద్ (ర.జి) మరో ముఖ్య విషయాన్ని తెల్పినారు అల్లాహ్ క్షమాపణ మానవుని పాపములను కప్పిఉంచుటమే కాక ఆయా పాపము స్వయంగా మర్చిపోయి ఇతరులను కూడ మరిపింపచేస్తుంది. అందు చేతనే అల్లాహ్ నామము సాతిర్ కాకుండా సత్తార్ అయినది. సర్వాన్ని కప్పివుంచు దానినే సత్తార్ అంటారు.

మన దేవుడు ఇంతటి ప్రియమైన దేవుడు అయినప్పుడు ఏత్యాగము చేపినను మనము అతని వద్ధకు వెళ్లవలసిన అవసరం ఉన్నది. అతని దాసులం కావలసిన అవసరం ఉన్నది. ఈ పవిత్ర మాసములో లోపాలను కప్పిపుచ్చు, తప్పులను క్షమించు అల్లాహ్ తాలా వైపు పరుగెత్త వలసిన అవసరం ఉన్నది. అతని ముందు మొకరిల్లుటకు పూర్తి కృషి చేయవలసిన అవసరమున్నది. షైతాన్ ప్రతి కోణములో నిలచి మనలకు బంధించు ప్రయత్నంలో యున్నాడు. కావున వానిని ఎదురిస్తూ, అల్లాహ్ తాలా ఆశ్రయాన్ని పొందుతూ, వాని దాడి నుండి సురక్షితంగా ఉంటూ వానిని విఫలం చేయాలి. అప్పుడే మనము రమజాన్‌తో నిజమైన ప్రయోజనాన్ని పొందగలము.

మనము బలహీనులము, శక్తిహీనులము, కాని పని అధికముగా ఉన్నది. ఈ రోజులలో చాలా ఎక్కువ దుఆలు చేయవలెను. తమ కొరకు కూడా, ఒకరు మరొకరి కొరకు కూడ, జమాఅత్ అభివృద్ధి కొరకు కూడ. శత్రువు అసఫలము, ఓటము కొరకు కూడ. అల్లాహ్ తాలా వైభవము, గోప్పతనము బహిర్గతమగులకు కూడ, ప్రపంచము దైవ ఉనికిని నిరాకరించుచు పోవుచున్నది. అల్లాహ్ తాలాను గుర్తించును గాక! అల్లాహ్ తాలా మన పాపములను బలహీనతలను క్షమించుగాక!

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హ్రజత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 24 మార్చి 2023 మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా ఉపదేశించిరి; మన జమాఅత్ సభ్యులు కేవలం మాటలకే పరిమితం కాకుడదు. ఇది అసలు ఉద్దేశము కాదు. ఆత్మ సవరణ, సంస్కరణ అని వార్యము. ఈ ఆశయం కొరకే అల్లాహ్ తాలా నన్ను పంపెను. జమాఅత్‌లో ఆచరణాత్మక మార్పు కలుగవలెనని వారు ఆశించిరి. కేవలం మాటల వలరకే పరిమితం కాకుడదని వారు భోధించిరి. అనగా కేవలం నోటితో మాట్లడినచో సరిపోదు. తమ లాభమును చూసిన చోట తమ మాటను మార్చకూడదు. తమ ప్రవర్తనల ప్రమాణమును కోల్పోకూడదు. తమ విశ్వాసము, అల్లాహ్ ఆదేశములను పాటించుచు, తమ ఆత్మ సంస్కరణ, దానిని సదా పవిత్రత పాటించుటను తమ జీవిత భాగముగా చేసుకునవలెయును. ఇది జరిగినప్పుడే మీరు మీ బైఅత్ హక్కు చెల్లించిన వారగుదురు. ఈ ఉద్దేశము కొరకే అల్లాహ్ తాలా వారిని పంపెను. వారి బైఅత్ హక్కును చెల్లించుటకు అల్లాహ్ ఆదేశముల వైపు దృష్టి సారించుట, వాటిని ఆచరించుట ప్రతి అహ్మదియుని నైతిక భాధ్యత అని గుర్తుంచుకొన వలెను. దు; ఆ ల ఆమోదమును తిలకించ దల్చినచో ............(అనగా నా ఆదేశాలను ఆచరించుచు ) ని స్వీకరించుమని నేను గత ఖుత్బాలో తెల్పి యుంటిని. అల్లాహ్ ఆదేశాలను స్వీకరించుట అనగా నేమి? మనము మన శక్తి సామర్ధ్యములన్నింటితో అల్లాహ్ ఆదేశాలను ఆచరించుటయే. అల్లాహ్ ఆదేశాలను అనుసరించుచు మన జీవనంను కొనసాగించుటయే. మనము అల్లాహ్ ఆదేశాలను ఎంత వరకు మన జీవిత భాగములుగా మల్చుకొనుచున్నామో ఈ రమజాన్ మాసపు ప్రత్యేక వాతవరణంలో పరిశీలించుకొన వలసిన అవసరం గలదు. అలా కానిచో అల్లాహ్ ఆదేశాలను అనుసరించు చున్నాము అని తెల్పుట కేవలం నోటి మాటలే అగును. అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో అనేకమైన ఆదేశాలను పొందుపర్చినాడు. ఆ ఆదేశములను ఎల్లప్పుడు గుర్తుంచుకొనవలెయును. తద్వారా మన సంస్కరణల వైపు మనకు శ్రద్ధ కల్గును. అల్లాహ్ తాలా ఆదేశించిన పలు ఆదేశాలను నేను ఇప్పుడు తెల్పెదను. ఇవి మన సంస్కరణలలో ముఖ్య పాత్ర పోషించడంతో పాటు సమాజంలో ప్రేమా అనురాగం, శాంతిమయమైన వాతవరణంను స్థాపించును. అల్లాహ& తాలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇలా నుడివెను.........

అనగా భూమిపై వినయ, విధేయతతో నడుచుకొను వారే ధయామయుని దాసులు. మూర్ఖులు వారికి తారస పడినప్పుడు (సమాధనంగా) శాంతి కల్గుగాకా అని ఆశిర్వఛనములు పలుకుదురు. (అల్ పుర్ఖాన్ ; 64)

ఆః హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెచ్చిన గుణగణాల మరియు ఆధ్యాత్మిక విప్లవంను పవిత్ర ఖుర్ఆన్ సంక్షిప్తంగా చిత్రికరించినది. మరియు వారిని విశ్వసించెవారు , వారి అంచులకు వినయ విధేయతలను, భోధించడమే కాకుండ వారిలో మానవత్వాన్ని సృష్టించి వారిని పై సూక్తికి అనుగుణముగా ఆచరణాత్మియులుగా తీర్చిదిద్దడం జరిగినది. నేడు కూడ ప్రపంచమునది ఇదే

స్థితి, అందు మూలంగానే అల్లాహ్ తాలా ఆం హజ్రత్ సల్లల్లాహ్ అలైహి వసల్లం గారి ప్రియ శిష్యుడిని నేటి కాలపు సమాజమును నాటి కాలపు సమాజము వలే తీర్చిదిద్దుతు ఒక జమాఅత్‌ను స్థాపించుటకు పంపడం జరిగినది. కావున వారి సంస్థ వారమనబడు ప్రతి ఒక్కరు ఈ ప్రమాణమును తమ ముందు ఉంచుకొన వలెయును.

ధయామయుని ధాసుల గూర్చి అల్లాహ్ తాలా పవిత్ర ఖుర్‌ఆన్‌లో ....... అని పేర్కొనెను. అనగా భూమిపై వినయ, విధేయతలతో అహంకారం లేకుండ నడుచు వారే ధయామయుని ధాసులు. కావున ప్రతి ధయామయుడైన ధాసుడు గుర్తుంచు కొనవలసిన విషయం ఏమనగా తమలో బిధేయతను, గౌరవాన్ని కల్పించుకొని, అహంకారము నుండి పవిత్రుడై యుండవలెను. ఎప్పుడైతే వారిలో ఇట్టి స్థితి నెలకొనునో, అప్పుడే వారు సమాజంలో ప్రేమను వ్యాపింపజేయు వారిగా, మరియు శాంతి ధూతలుగా నిర్ధారించ బడుదురు. వారిలో గల అట్టి విధేయత, గౌరవం మూర్ఖులు తప్పులు చేయు సమయంలో, మరియు అల్లకల్లోల స్థితులను సృష్టించు సమయంలలో వారికి మీకు శాంతి చేకూరుగాకా! అని సమాధానం ఇచ్చెదరు. మీరు మాతో గొడువలకు సిద్దమవుచున్నారు గాని మేము మీతో గొడవబడుటకు బదులు మీ శ్రెయస్సు కొరకు, మీ క్షేమమం కొరకు, శాంతి కొరకు దు; ఆ చేయుచున్నాము అని ఆచరణాత్మకంగా తెల్పుదురు. శక్తి యున్న సమయంలో మానవుడు ఇలాంటి ఉన్నతమైన లక్షణములను ప్రధర్శించడం అనునది ఆ మానవుడిని వాస్తవమైన ధాసునికిగా తీర్చిదిద్దును అనగా ఎప్పుడైతె మానవుడు ధయామయుని ధాసునిగా మార్పు చెందడం కొరకు, మరియు అల్లాహ్ ఆదేశాలను పాటించడం కొరకు ఇట్టి ఉన్నతమైన లక్షణాలను చూపించునో, లేదా ప్రధర్శించునో అప్పుడే అల్లాహ్ అనుగ్రహంలను పొందు వ్యక్తిగా గుర్తుంచబడుతాడు. అట్టి వారి దు; లనే అల్లాహ్ తాలా స్వీకరించును. మరియు వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెల్పిన విధముగా పరిశుద్ధ ఆత్మ గలవారిలో లెక్కింపబడుదురు. వారు పరిశుద్ధ ఆత్మగా మారి అల్లాహ్ ప్రీతిని పొందువారగుదురు. అంతేగాకా అల్లాహ్ అధికారమును ఈ ప్రపంచములో నెలకొల్పు వారిలో లెక్కింప బడుదురు. ప్రపంచంలో ప్రతి ఒక్కరు ప్రేమానురాగములను, సోధర భావమును, వినయ, విధేయతలను, పెంపొందించ వలెనని, సత్కార్యములన్నియు ప్రపంచములో నెలకొల్ప వలెనని, చెడలను అంతమొందించ వలెనని, దుష్టశక్తుల ఆధినంల నుండి విముక్తి పొందవలెనని, అల్లాహ్ తాలా ఆదేశాలను సారం నడుచుకొంటు ఈ ప్రపంచంలో శాంతి సామరస్యంలను పెంచి స్వర్గ సీమను తలపించు విధముగా మానవుడు తీర్చిదిద్దవలెనని అల్లాహ్ తాలా కొరుకుంటున్నాడు. ఈ లక్ష్య సాధనకే అల్లాహ్ తాలా ప్రవక్తలను పపండం జరుగుతుంది. అందుకొరకే ప్రపంచీకులకు దయామయుని వాస్తవ ధాసులుగా మారు విధానాలను, పద్దతులను నేర్పించడం కొరకు సర్వోన్నతుడైన

ఈ రోజు శుభప్రధమైన శుక్రవారము పవిత్ర రంజాన్ మాసపు మొదటి రోజాహ్. ఈ దినము అనంత శుభములతో ప్రారంభమైన పర్వదినము. శుభకరమైన జుమా దినపు ప్రాముఖ్యత గురించి ఆం హజ్రత్(స) వార్త నందించినారు. వారి ఈ వార్త శాశ్వితమైనది. ఈ రోజున విశ్వాసిత దేవుని వద్ద చేసిన ప్రార్థనలు ఆమోదింపబడునొక ఘడియ వచ్చును.

(సహీ బుఖారీ కితాబుల్ జుమ బాబ్ స్వలా త్ ఫీ యోమి – ల్ జుముఅహ్ హదీసు నెం. 935)

అనంతరం రంజాన్ గూర్చి ఆం హజ్రత్(స) ఇట్లు సెలవిచ్చారు;- రమ్‌జాన్ మాసము ప్రారంభమైనప్పుడు స్వర్గ ద్వారములు తెరువబడి, నరక ద్వారాలు మూసి వేయబడుతాయి.

(సునన్ తిర్మాజీ కితాబుల్ సౌమ్ బాబ్ మా జాఅఫీ ఫజ్‌లీ షహరు రమజాన్ హదీసు నెం॥ 682)

ఈ నేలలో అల్లాహ్ తాలా కరుణ ప్రత్యేక ఉత్సాహంతో ఉండి, విశ్వాసులపై అల్లాహ్ కారుణ్యపు శుభముల, వరముల వర్షము కురిపిస్తుంది. కాని ఈ శుభములను ఆకర్షించుటకు ఆం హజ్రత్ (స) పలు షరతులను విధించినారు. అనగా ఈ రోజులలో వృధా మాటలు మాట్లాడకూడదు. అల్లరి, దుష్టత్వమునకు పాల్పడ కూడదు, దూషణలు, జగడములకు దిగకూడదు. ప్రతి చేదుకు బదులుగా ఉపవాసి ఇట్లనవలెను. నేను ఉపవాసం పాటిస్తున్నాను.

(సహీ బుఖారీ కితాబల్ – సౌమ బాబ్ ఫజల్ సౌమ్ హదీసు – నెం॥ 1894)

అల్లాహ్ తాలా కోరకు నేను ఈ దుష్టకార్యాల నుండి దూరముంటున్నాను. ఈ పరిస్థితి ఏర్పడినప్పుడే నిజమైన ఉపవాసమగును. మరియు అల్లాహ్ తాలా ఆదేశాను సారము మానవుడు తన జీవితమును గడుపుటకు ప్రయత్నించును.

రమజాన్ మాసపు ప్రాముఖ్యత ఏమిటి? ఎవరిపై ఉపవాసములు విధిగావింపబడినవి? ఎలా పాటించాలి? ఏ ఏ ఆంక్షలు కలవు? అల్లాహ్ తాలా దీనిని -------- (అల్ బఖ్‌రహ్ – 187) అనగా! నను గూర్చి నా దాసులు నిన్ను ప్రశ్నించినప్పుడు నిశ్చయంగా నేను వారికి సమీపముగానే ఉన్నానని తెల్పుడు. ------ నన్ను పిలుచు వాని ప్రార్ధనలకు నేను సమాధానమిస్తాను. కావున వారు సన్మార్గము అవలంభించుటకు సావధానులై నా ఆదేశములను వినవలెను. నా యందు విశ్వాసముంచవలేను. రమజాన్ నేలలో వచ్చు జుమాల ప్రాధాన్యత రెట్టింపగును. పగలు, రాత్రులు కూడ దుఆలు ఆమోదించబడునవే. ఏ ఘడియలలో దుఆ స్వీకరించ బడుతాయే తెలియదని అల్లాహ్ తెల్పేను. అందువల్ల పగలు, రాత్రి దుఆలలో గడుపుము. కావున మనము ఈ రో.జులలో అధిక లబ్ది పొందవలెను. సాధారణంగా రమజాన్ మాసంలో అల్లాహ్ తాలా షైతా న్‌ను బంధించి స్వర్గపు ద్వారాలు తెరచి, తన దాసులకు దగ్గర చేస్తాడు. కావున రమజాన్ మాసపుశుక్రవారాలతో పూర్తి లాభాన్ని పొందాలి. ఈ రోజులలో మానవుడు అత్యంత వినయ, విధేయతలతో అల్లాహ్ తాలాతో చేయవలసిన ముఖ్యమైన దుఆ ఏమనగా! ఓ నా అల్లాహ్ నన్ను కేవలం రమజాన్‌లోనే కాక సాధారణ రోజులలో కూడ పగలు, రాత్రుల్లో దుఆలు స్వీకరించబడు ప్రజల సమూహములో చేర్చుము. తద్వారా రమజాన్ ఒక పవిత్ర మార్పుకు కారణం కాగలదు. ఈ విధంగా నేను కూడ శాశ్వత మార్గదర్శనం పొందువారిలో చేరుదును.

నేను పఠించిన గత సూక్తులలో ఉపవాసాల ఘనతను వివరిస్తు, మీ పూర్వపు జాతులపై న్నందున మీకు ఉపవాసాలు ఉండవలెనని కాదు. ఈ సూక్తి చివరిలో ------ అనబడెను. అనగా! మీరు దైవభీతిని పొంది. ఆధ్యాత్మిక మరియు సత్ ప్రవర్తనల లోపాల నుండి రక్షింపబడాలి.

ఇక్కడ నేను చదివిన సూక్తి చివరిలో అల్లాహ్ తాలా ---- మార్గదర్శనం పొందుము. అనెను రుష్ద్ అనగా సరియైన, నిజమైన సన్మార్గము, సరియైన ఆచారణ, సన్మార్గము, ఉత్తమ ప్రవర్తన మరియు వివేక, విజ్ఞాన పరిపూర్ణత మరియు వాటిని సరిగా వినియోగిస్తూ తమ స్థితిని మెరుగుపర్చుకోనుట, స్థిరత్వాన్ని ప్రదర్శించాలి. అల్లాహ్ తాలా ఎదుట మానవుడు వినయంతో నిలబడ్డపుడు దుఆల స్వీకరణ దృశ్యమును చూస్తాడు. అప్పడే దన్యుడగును. ఈ విధంగా అల్లాహ్ తాలా శుభాలను పొందుతాడు.

రమజాన్ అనంత శుభముల మాసము. కాని అల్లాహ్ ఆదేశాలను స్వీకరించి, విశ్వాసములో అభివృద్ధి చేందు వారికే ఆయా శుభములు లభిచును. కేవలం రమజాన్ మాస జుమాలలో నిబద్దతను చూపి తర్వాత ఇష్టం వచ్చినట్టుగా వ్యవహరిస్తామని భావించినచో ఇది అల్లాహ్ ఆజ్ఞాలను పాటించినట్టు కాదు. మరియు విశ్వాసములో బలహీనతను ప్రదర్శించుట అవుతుంది. ఇటు వంటి బలహీనతను ప్రదర్శించి అల్లాహ్ మా దుఆలను స్వీకరించుట లేదు అని ఫిర్యాదు చేయలేము. కావున అల్లాహ్ తాలా శరణు కోరుకొను నిజమైన విశ్వాసి అత్యంత వినయ, విధేయతలతో తమ బలహీనతలను, తప్పిదములను అంగీకరిస్తు ఈ రోజులలో దుఆలు చేయాలి. రమ్‌జాన్ నెలలో గల ఈ నమాజ్ జుమాఅల ఉత్తీర్ణత శాశ్వతమైనదిగా కావాలి అశాశ్వతం కారాదు. ఈ రోజులలోనే అల్లాహ్ తాలా సమీపిస్తాడని కావున ఇప్పుడు ఆరాధిస్తే సరిపోతుందని కొందరు భావిస్తారు. ఇలా భావించినచో ఆత్మవంచన అవుతుంది. కావున దీని నుండి దూరము ఉండాలి. మరియు పరిపూర్ణ వినయ విధేయతలతో అల్లాహ్ తాలా దాసుడై ఆయన సామీప్యాన్ని పోందే ప్రయత్నం చేయాలి. అల్లాహ్ తాలా ఎల్లప్పుడు సమీపంగానే ఉన్నాడు. మరియు ప్రతి చోట కలడు. అయితే దాసుడు బహు దైవారాధన నుండి దూరం ఉంటు కేవలం అల్లాహ్ కై సాష్టాంగము చేసినచో వారి స్థాయిని బట్టి ఆయన అనుగ్రహాన్ని పొందును. అప్పుడే మన దుఆలు స్వీకరింపబడి అల్లాహ్ తాలాతో మనం కోరిన దానిలో మనకు ఉత్తమమైనది ప్రతి ఒక్కటి లభిస్తుంది.

కావున మనము సత్కార్యాములు చేస్తూ దైవభీతి పై నిలుస్తూ మాత్రమే మన లక్ష్యాలను పొందగలమని గుర్తుంచుకొనుము. అల్లాహ్ తాలా మన కొరకు విధించిన ఫలములు వ్యక్తిగతంగా కూడ, జమాఅత్ పరంగా కూడ మనకు లభించును. నేను తెల్పినట్లు మనము వినయ, విధేయతను ప్రదర్శిస్తూ తమ పొరపాట్లను ఒప్పుకొని అల్లాహ్ తాలాను పొందుటకు కృషి చేసినచో అల్లాహ్ తాలా శుభముతో ఫలములు అందును. మానవునిలో లోపాలున్నను, పాపిష్టుడైనను, పొరపాటు చేపినను, అతని హృదయములో అల్లాహ్ తాలా భయము ఉన్నంత వరకు, తప్పులను అంగీకరించినంత వరకు అల్లాహ్ తాలా మన పాపాలను కప్పిపుచ్చుచుండును. మరియు ఒక రోజు అతనికి తప్పకుండ పశ్చాత్తాపము పడు అవకాశం లభించును.

ఈ రోజులలో మనలోని ప్రతి ఒక్కరు మన కోరకు, మన బంధువుల కొరకు, జమాత్ సభ్యులకు అల్లాహ్ తాలా నిష్టాపరత లభించవలేనని దుఆ చేయాలి.

మనము పరస్పరము బాధలో దుఆ చేసినప్పుడు దేవదూతలు కూడ మన కొరకు దుఆలు చేస్తారు. రమజాన్ నిజమైన, శాశ్వత శుభముల కూడ పొందు వారమవుతాము.

దైవ భక్తి అనగానేమి? అల్లాహ్ తాలా భయము, భక్తియే ధర్మబద్ధత మనలో అల్లాహ్ తాలా భయము, భక్తి ఉన్నంత వరకు మన లోపాలను, పాపాలను అల్లాహ్ తాలా కప్పిపుచ్చును. అతని రక్షణలో ఉంటాము. అతని భయ, భక్తులు మన హృదయములో నుండి చేరిగిపోయి. మన ఇష్టానుసారం తప్పు జరిగినచో, అల్లాహ్ భయ, భక్తి మనలో ఉన్నచో అల్లాహ్ తాలా అమితంగా క్షమించును. అల్లాహ్ భీతి అనగా అల్లాహ్ పై అభిమానము కావున ఈ అభిమానాన్నే మన హృదయాలలో నిలుపుకొని, దానిని ప్రదర్శిస్తున్నంత కాలం మనం వినాశనం నుండి రక్షించ బడుతాము. అది నిజమైన అభిమానమై ఉండాలి. అల్లాహ్ తాలా హృదయాలను ఎరుగును అతన్ని మొసం చేయలేము. కావున ఆ ప్రేమ హృదయములో ఉన్నచో ఎప్పుడో ఒకసారి భయటపడుతుంది. అల్లాహ్ తాలా భయము కోన్ని విషయాల నుండి ఆపును. ఈ ప్రేమ వల్ల మనం ఆయన ఆజ్ఞాలను పాటించినచో తన దాసులను అమితంగా అభిమానించు అల్లాహ్ తాలా మనల్ని వృధా చేయడు. మనకు పశ్చాత్తాప పడు అవకాశం ఇచ్చును. కాని నేను తెలిపినట్లు మానవుడు పూర్తిగా దైవభీతిని విడిచిపెట్టి కేవలం పాపంలోనే మునిగినచో ఖచ్చితంగా శిక్షపడుతుంది. అల్లాహ్ తాలా దయవలన మనము హ్రజత్ మసీహ్ మౌవూద్ (అ.స) ను విశ్వసించినాము. వారు జమాఅత్ సభ్యులకు ఎల్లప్పుడు దైవభక్తిని పోందాలని ఉపదేశించారు. మరియు దైవ భక్తిని పెంపోందించుకోనుట పట్ల దృష్టిని మరల్చు ఆధ్యాత్మిక వ్యవస్థను అల్లాహ్ తాలా మనకు ప్రసాధించినాడు. ఆ దైవ భక్తిని నిలుపు కొనుటకు, అభివృధికై అల్లాహ్ తాలా మనకై ప్రతి సంత్సరం రమజాన్ మాసాన్ని నియమించినాడు. మరియు దానిని పెంపొదించుకోను మార్గాలను తెలిపి ఫలవంతం చేసుకోమని శుభవార్త నిచ్చినాడు.

ఈ మాసము శుభములతో లబ్ధి పోందేందుకు మనలోని ప్రతి ఒక్కరు అల్లాహ్ దాసుడు అగుటకు ప్రయత్నించాలి. మన లోపాల వల్ల మన దుఆలను కోంత కాలం పక్కకు పెట్టినను, దయామయురాలైన తల్లి తన బిడ్డ సంస్కరణకై కొంత సమయం వరకు కోపముతో దూరమైనట్లగును. ఇందులో కఠిన కోపముండదు. కాని బిడ్డకు తల్లితో గల ప్రేమ వల్ల ఆమె వద్దకు వెళ్లినపుడు ఆమే తన ఛాతికి హత్తుకోనును. అంతకు ముందు కూడ ఆ బిడ్డ తన వద్దకు వస్తున్నాడా లేదా అని చాటుగా చూచును. కాని బాలుడు దగ్గరకు రాగానే కోపము దూరం అగును. తల్లుల కంటే అధికంగా క్షమించు అల్లాహ్ నా దాసులు పశ్చాత్తాపడుచు. ఎప్పుడు నా వైపు వస్తారా అని చూచును. వచ్చిన తర్వాత క్షమించును. ఆ౦ హ్రజత్ (స) ఇట్లు తెల్పినారు. అల్లాహ్ పై ప్రమాణము! జనావాసము లేని కూడలిలో తన ఒంటెను పోగోట్టుకున్న వ్యక్తికి అది లభించినప్పుడు కలిగే ఆనందము కంటే ఎక్కువ తన దాసుడు పశ్చాత్తాప పడ్డప్పుడు అల్లాహ్‌కు ఆనందము కలుగును. (సహీ బుఖారీ కితాబ్ అద్దావత్ బాబ్ తౌబా – 6309)

ఈ రమజాన్ మాసము ఎందుకనగా! దాసుడు అల్లాహ్ తాలా ప్రేమను హృదయములో కలిగి ఉండి, సంవత్సరమంతా లోపాలకు, పొరపాట్లకు పాల్పిడనను అతని పశ్చాత్తాపంను అల్లాహ్ తాలా స్వీకరించవలే నను ఉద్దేశ్యముతో వచ్చినచో అల్లాహ్ తాలా పరుగెత్తి అతన్ని హత్తుకొనును. ఆ౦ హ్రజత్ (స) ఇట్లు తెల్పినారు. ఎవరైన నాకు జానేడు సమీపమూనప్పుడు నేను గజము సమీపమవుతాను. అతడు నాకు ఒక చేయ్యి సమీపమైనప్పుడు నేను రెండు చేతులు సమీపమవుతాను. అతడు నా వైపు నడిచి వచ్చినచో వాని వైపు నేను పరుగేత్తుకు వస్తాను.

(సహీ బుఖారీ కితాబ్ అల్‌తౌ – హీద్ బాబ్ ఖౌలల్లాహు తాలా వ యహ్ జరుకుముల్లాహ్ సఫ్‌సహు – హదీసు – నెం॥ 7405)

కావున తల్లుల కంటే గొప్ప దయామయుడైన అల్లాహ్ తాలా, పశ్చాతాపమును స్వీకరించుటకు. తన దాసునితో ఆనందాన్ని పొందేందుకు అనేక మార్గాలను సృష్టించాడు. దాసుడు వీటిలో లబ్ధి పొందనిచో అది వాని దురదృష్టము, వాని కఠిన మనస్తత్వము అగును. అల్లాహ్ తాలా ప్రేమను ఈ ఉదాహరణలతో పోల్చబడినను వాస్తవానికి అల్లాహ్ తాలా ప్రేమ స్వరూపము ఈ ఉదాహరణల కంటే చాలా గొప్పది. అల్లాహ్ తాలా ఎంతటి ప్రేమానురాగముతో దాసుని వైపు చూచునో దానిని మనము వర్ణించలేము. ఇది హదీసులతోను స్పష్టమైయింది. ప్రేమను గూర్చి ఈ ఉదాహరణ ఇవ్వబడినను వాస్తవానికి ఇది ప్రేమ యొక్క ఘనతను చాటి చేప్పును. అయినను అల్లాహ్ తాలా ప్రేమ ఉదాహరణ ఈ ప్రాపంచిక ఉదాహరణల కంటే చాలా ఉన్నతమైనది. దానిని వర్ణించుట చాలా కష్టము మానవుడు నిస్సహయుడు, అల్పజ్ఞాని. అల్లాహ్ తాలా అత్యోన్నతుడు మనము తమ వంటి దాసుల హృదయాలను కూడ ఎరుగము మనము బాహియ్య ఆచరణను చూసే ఒక అభిప్రాయానికి వస్తాము కాని ఎవరు హృదయములో ఎవరి పట్ల ఎంత ప్రేమాభిమానం కలదో వర్ణించుట, తెలుసుకొనుట చాలా కష్టము.

అల్లాహ్ తాలా ప్రేమ స్థాయిని అర్థం చేసుకొను శక్తి మానవునిలో ఎంత ఉంటుందని వివరిస్తు హ్రజత్ ముస్లెహ్ మౌవూద్ (ర.జి) ఇట్లు తెలిపిరి. అల్లాహ్ తాలా కార్యములనే అర్థముచేసుకోలేని మనము ఆయన ప్రేమ స్థాయిని, బౌతిక విషయాలను ఎలా అర్థం చేసుకోగలం? నేను తెల్పినట్లు ఆయన ప్రేమ స్థాయిని పరిమితం చేయుట చాలా కష్టము. అయినను కొన్ని ఉదాహరణలు ద్వారా దాని వివరణకు సమీపంగా చేరుటకు కృషి జరుగును.

ఈ ప్రేమను గూర్చి ఆ౦ హ్రజత్ (స) ప్రవచించిన మరో ఉదాహరణ నేను ప్రవేస పెట్టెదను. బదర్ యుద్దములో శత్రువు ఓటమి చెందినప్పుడు సుమారు యుద్దము మగిసిపోయెను. ఆ గొప్ప గొప్ప వీర సైనికులు తమ గుర్రలపై కూర్చుని వాటిని కొరడాలతో కొట్టచు యుద్ద భూమి నుండి పారిపోవుటకు. ముస్లిం సైన్యము నుండి తప్పించు కొనుటకు ప్రయత్నించుచుండిరి. అప్పుడు ఒక మహత్ యుద్ద భూమిలో నిర్భయంగా తిరుగుచుండెను. ఆమె తనలో ఒక ఉద్రేకము. ఆవేదనను కలగి యుండెను. ఒక సారి ఒక బాలున్ని ఎత్తుకొనగా, మరోసారి మరో బాలున్ని ఎత్తుకొనుచుండెను ఆ౦ హ్రజత్ (స) ఆ మహిళను చూసి ఆమే కొడుకు తప్పిపోయినాడు. ఆమే అతన్ని వెతుకుతున్నదని అన్నారు తల్లి ప్రేమ వల్ల ఇది యుద్ద భూమి, ఇక్కడ అల్లకల్లోలము ఏర్పడిందనే భయుము అమెకు లేదు. ఆ మహిళ అదేవిధంగా మైమరచి తిరుగుతూ ఏ బాలున్ని చూచినా తన ఛాతికి హత్తుకొనుచుండెను. కాని గమనించి చూచి తన బాలుడు కాదని తెలిసినప్పుడు విడిచి పెట్టెది. చివరకు ఆమె బాలుడు ఆమెకు లభించినాడు. వానిని ఛాతికి హత్తుకుంది, గట్టిగా పట్టుకొని ముద్దుచేసి అక్కడే నిర్భయంగా కూర్చునేను. ఇది యుద్ధ భూమి అన్న చింత, ఇక్కడ ప్రతి చోట శవాలు పడిఉన్నాయన్న భావన మరియు యుద్ధము ఇంకా పూర్తి కాలేదు. ఆమెకు ఎదైనా ఇబ్బంది కలుగ వచ్చుననే చింతన ఆమెకు లేకుండెను. కాని అంతకు ముందు బాలున్ని వెతుకుచు ఎంత కలత, ఆందోళన, బాధ వ్యక్తమగుచుండెను. కాని తన బాలుడు దోరకగానే సంతృప్తితో కూర్చుండి పోయిందని ఆ౦ హ్రజత్ (స) తెలిపినారు. అలాగే తన దాసులతోనూ అల్లాహ్ తాలా ప్రేమ కూడ ఇలాగే ఉంటుందని ఆ౦ హ్రజత్ (స) తెలిపినారు. వాస్తవానికి అతడు అంతకంటే ఎక్కువగా ప్రేమించును. ఒక దాసుడు తన పాపముల, తప్పిదముల వల్ల అల్లాహ్ తాలాను కోల్పోయినప్పుడు తన బాలున్ని కోల్పోయిన ఆ మహిళ వలె దు:ఖము కలుగును. అనంతరం తన దాసుడు పశ్చాత్తాప పడి తిరిగి వచ్చినప్పుడు తన బాలుడు దోరకనప్పుడు ఆ మహిళకు కలిగిన ఆనందము కంటే ఎక్కువ ఆనందపడును. మనము కూడ అల్లాహ్ తాలా క్షమాపణ పొందేందుకు సిద్ధమై ఆయన వద్దకు వేళ్లినప్పుడు అతడు కూడ మనల్ని క్షమించుటకు సిద్ధంగా ఉంటాడు. మనము అతని వద్దకు ఎప్పుడు వస్తామని చూస్తున్నాడు. మనము ఆలస్యం చేస్తున్నాము. ఎవరైతె పశ్చాత్తాప పడుతూ ఆల్లాహ్ తాలా ఆస్థానానికి వెళ్ళునో తన పాపములకు క్షమాపణ కోరుకొనునో అల్లాహ్ తాలా క్షమాగుణం వానిని క్షమిస్తుంది.

ఇదే అంశాన్ని గూర్చి హ్రజత్ ముస్లీమ్ మౌవూద్ (ర.జి) మరో ముఖ్య విషయాన్ని తెల్పినారు అల్లాహ్ క్షమాపణ మానవుని పాపములను కప్పిఉంచుటమే కాక ఆయా పాపము స్వయంగా మర్చిపోయి ఇతరులను కూడ మరిపింపచేస్తుంది. అందు చేతనే అల్లాహ్ నామము సాతిర్ కాకుండా సత్తార్ అయినది. సర్వాన్ని కప్పివుంచు దానినే సత్తార్ అంటారు. ప్రపంచం కేవలం సాతిర్ మాత్రమే కాగలదు అనగా ఎవరిదైన ఏదైన తప్పు తెలసినచో దానిని ఇతరులకు చెప్పక దాచి పెట్టును. కాని ఇతరుల మేధస్సు నుండి తమరి తప్పులను తొలగించ లేరు కాని సర్వ గుణముల సముదాయుడైన అల్లాహ్ తాలా నేను సాతిర్‌ను కాను సత్తార్‌ను అని తెలిపినాడు. అనగా కేవలం దాసుల పాపాలను క్షమించుటయే కాదు వాటిని ప్రజల జ్ఞాపిక నుండి తోలగిస్తాను. తద్వారా ఎవరు, ఏ తప్పు చేసినారో వారికి గుర్తుకుండదు. అల్లాహ్ తాలా సత్తార్ (క్షమించువాడు) కానిచో పాపాత్ములకు స్వర్గములోను శాంతి లభించేది కాదు. ఎందుకనగా వారు ఎవరిని చూసిన వీరికి నా తప్పులు తెలుసునని అనుకునేవారు.

అల్లాహ్ తాలా సత్తార్ యైయున్నాడు. అతడు ఇట్లు తెల్పినాడు. నేను ప్రజల తప్పులను క్షమించుటమేకాక వారి జ్ఞప్తి నుండి వాటిని మరిపించు శక్తి కలవాడను. అల్లాహ్ తాలా ఎవరి తప్పులనైతె క్షమించునో వారి తప్పులను ఇతరులతో మరిపింప చేయును. కావున అటు వంటి వారిని ప్రజలు ఎల్లప్పుడు ప్రవిత్రునిగా, సత్‌పురుషునిగానే భావిస్తారు. మన అల్లాహ్ తప్పులను కప్పి ఉంచి, పాపాలను క్షమించువాడు. అతడు మనలను క్షమించుటయే కాక మనము కోల్పోయిన గౌరవాన్ని

కూడ మరల ఇప్పించ గలదు ప్రాపంచిక గౌరవాన్ని నిలుపును.

(మాఖుజ్ అజ్ ఖుతేబాత్ మహ్మూద్ సంపుటి 18 పేజీలు 513 నుండి 515 వరకు)

మన దేవుడు ఇంతటి ప్రియమైన దేవుడు అయినప్పుడు ఏత్యాగము చేసినను మనము అతని వద్దకు వెళ్లవలసిన అవసరం ఉన్నది. అతని దాసులం కావలసిన అవసరం ఉన్నది. ఈ పవిత్ర మాసములో లోపాలను కప్పిపుచ్చు, తప్పులను క్షమించు అల్లాహ్ తాలా వైపు పరుగెత్త వలసిన అవసరం ఉన్నది. అతని ముందు మొకరిల్లుటకు పూర్తి కృషి చేయవలసిన అవసరమున్నది. షైతాన్ ప్రతి కోణములో నిలచి మనలకు బంధించు ప్రయత్నంలో యున్నాడు. కావున వానిని ఎదురిస్తూ, అల్లాహ్ తాలా ఆశ్రయాన్ని పొందుతూ, వాని దాడి నుండి సురక్షితంగా ఉంటూ వానిని విఫలం చేయాలి. అప్పుడే మనము రమజాన్‌తో నిజమైన ప్రయోజనాన్ని పొందగలము. నేను తెలిపినట్లు ఇందులోనే మన స్వప్రయేజనాలు మరియు జమాఅత్ ప్రయేజనాలు కలవు. జమాఅత్ అభ్యునత, సంస్కరణ, వైపే భక్తి మరియు సత్కార్యాములే జమాఅత్ అభివృద్ధికి మూలము. అల్లాహ్ తాలా సామిప్యాన్ని ఎంతగా మనము పొందగలిగితే అంతగానే అతని అనుగ్రహములను పొందతూ జమాఅత్ అభివృద్ధిలో భాగస్వాములము కాగలము.

నా అభివృద్ధి, విజయాలు దుఆల ద్వారానే కలుగునని హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) తెల్పినారని మనకు తెలుసు. కావున ఈ దుఆల రోజులలో పూర్తి ప్రయోజనాన్ని పొందుతూ అల్లాహ్ తాలా ముందు జమాఅత్ అభివృద్ధికై అత్యధికంగా మెకరిల్లాలి. మనము మన దుఆలను తమ వరకే, లేదా మన బంధువులకే పరిమితం చేయకుండా విశాల దృక్పధంతో చేయవలసిన అవసరం ఉన్నది. అప్పుడే మనము హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) జమాఅత్‌లో చేరిన హక్కును నేరవేర్చగలము. మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం జమాఅత్‌లో చేరు భాగ్యాన్ని ప్రసాధించి, అల్లాహ్ తాలా మన పై చేసిన ఉపకారానికి కృతజ్ఞత తెలిపిన వారమగుతాము. జమాఅత్‌లో చేరగానే బైఅత్‌చేయగానే మన భాధ్యత తీరిపోలేదు. అహ్మదీ అవుట సరిపోదు. జమాత్‌లో చేరుట ద్వారా అల్లాహ్ తాలా మనపై ఒక గొప్ప భాధ్యతను మోపినారు. అదేమనగా! హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) దుఆల వైపు మన దృష్టిని మరల్చి తద్వారానే మనము జమాత్ ప్రగతిలో సహాయకులం కాగలము. మనము బలహీనులము, నిస్సహాయులము, మా తప్పిదాలను, అసమర్ధతలను అంగీకరిస్తున్నాము. అయినను అల్లాహ్ తాలా మనపై ఒక మహోన్నతమైన బాధ్యత మెపినాడు అది అల్లాహ్ అనుగ్రహం లేనిదే సాధ్యము కాదు. కావున మనము దుఆల పట్ల చాలా శ్రద్ధ చూపాలి.

హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (అ) ఇదే అంశాన్ని గూర్చి మరోకచోటచాలా గొప్పగ తెల్పిరి. ఒక వేళ వాస్తవంగానే బలహీనులము, నిస్సహాయులము అయినచో మరియు మనకు అప్పగించబడిన కార్యము కూడా అత్యంత ముఖ్యమైనది, కష్టమైనది అయినచో సమస్య ఏమిటనగా అటువంటి కార్యాన్ని మనము ఏలా పూర్తి చేయగలము. ఒకవైపు ఆ కార్యము కూడా పరిపూర్ణతకై చాలా శక్తిని కోరుకుంటున్నది మరోవైపు మనం బలహీనులం, నిస్సహాయులుగా ఉన్నాము. కావున మనము ఈ రెండు విషయాలలో నుండి ఒకదానిని అంగీకరించవలసి వస్తుంది. లేదా మన రెండు ప్రకటనలలో ఒకటి తప్పని అంగీకరించవలసి వచ్చును. లేదా మనము బలహీనులము అనే ప్రకటన అవాస్తవగును మనము అంతటి వినయులము కాదు లేదా మనకు అప్పగాంచబడిన కార్యము కష్టమైనదను ప్రకటన అవాస్తవమగును లేదా ఇవి రెండూ సరియైనవే అయినచో అల్లాహ్ తాలా మన కృషియే కాకుండా మరి ఏదైనా విధానాన్ని నెలకొల్పినాడని అంగీకరించవలసి వచ్చును.

ఇవి అల్లాహ్ వాక్కులు. మనకు అప్పగించబడిన కార్యము ఖచ్చితంగా పూర్తి అగునని వాగ్దానం కలదు. మరియు అల్లాహ్ తాలా హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స)ను పంపిన లక్ష్యము నేరవేరవలెను, ఖచ్చితంగా నేరవేర్చును. ఇస్లాం అహ్మదియ్యత్ ప్రపంచంపై విజయం సాధించాలి. అనుటలో నాకు ఎలాంటి సందేహం లేదు. కావున దానిని పొందుటకు అల్లాహ్ తాలా మనకు దుఆలు చేయుటను నేర్పినాడు. ఆ దుఆ ఏమనగా! ఓ అల్లాహ్ మా కృషియే లక్ష్యమును నేరవేర్చదు. మేము బలహీనులము. నిస్సహాయులము. కార్యము చాలా గోప్పది. కేవలం మా కృషియే దానిని పూర్తి చేయలేదు. అయితే నీ ఆజ్ఞా ప్రకారం మేము ఏత్యాగానికైనా సిద్దంగా ఉన్నాము. ఆ కార్యములు సాధ్యమగుటకే నీ అనుగ్రహం ద్వారా రహస్య మార్గాలను భహిర్గతం చేసి ఏ లక్ష్యముకైతె నీవు వాటిని నియమించినావో అందుకు మాకు సహాయంగా నిలుపుము వాస్తంగా మనకు అల్లాహ్ తాలా భౌతిక విధానాన్ని తెల్పినాడు కాని ప్రపంచాన్ని జయించు విధానం మరొకటి కలదు. కాని ఈ విజయాలను పొందేందుకు మన హృదయంలో ఒక కలత, చింత ఖచ్చితంగా ఉండాలి. ఆ కలత మన హృదయాలలో నుండి వ్యక్తం కావాలి.

హజ్రత్ ముహమ్మద్ (స.అ.స) గారు బదర్ యుద్ధములో రాళ్ళను విసిరిన ఉదాహరణనే హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ (ర.జి) ఉదాహరించినారు. దిననే అల్లాహ్ తాలా ఇట్లు తెల్పేను ----- (18- -----) నీవు రాళ్ళు విసిరినది నీవు కాదు. వాస్తంగా అల్లాహ్ తాలా రాళ్ళను విసిరినాడు. నీవు విసిరిన రాళ్ళు కొద్ది దూరంలోనే పడ్డాయి. కాని అల్లాహ్ తాలా ఇట్లు తెల్పేను ఆం హజ్రత్ (స.అ.స) చేయి ఎత్తి రాళ్ళు విసరగానే మేము సుడిగాలుల్ని పంపినందువల్ల అది కోట్ల కొద్ది, మిలియన్ల కొద్ది అ విశ్వాసులు కళ్ళలో కుమ్మరించింది. ఫలితంగా వారు చూడలేక పోయిరి, దాడి చేయలేకుండిరి. వాస్తవంగా ఆ పిడికిలి రాళ్ళలోనే అల్లాహ్ ప్రకృతి శక్తి కలదు. కావున మన పరిస్థితి బదర్ ముద్దములో ఆం హజ్రత్ (స.అ.స) విసిరిన పిడికెడు రాల్ళు వంటిదే. ఆం హజ్రత్ (స) విసిరిన రాళ్ళే అవిశ్వాసులను గ్రుడ్డి వారిగా చేయలేదు. కాని అల్లాహ్ తాలా సుడిగాలి రూపంలో విసిరిన రాళు ళ్ళ వారిని గ్రుడ్డి వారిగా చేశాయి.

కావున మన కంటే గోప్ప శక్తి ఏదో ఈ ఘన కార్యాన్ని చేస్తున్నదని. దినికి ఉత్తమ ఫలితాన్నిస్తుందని మనం అంగీకరించాలి. ఈ ఉత్తమ ఫలితానికై, ఇస్లాంను ఇతర ధర్మాల పై విజేయతగా నిలుపుటకై మరో రకమైన సాధనాలు సృష్టించబడ్డాయని మనం అంగీకరించాలి. ప్రపంచముపై ఇస్లాంను జయింపచేయు ప్రాకరణము, ఆయుధము ఏమనగా! అల్లాహ్ తాలా అనుగ్రహన్ని లా గుకొను సాధనాలు దుఆలు. ఇవి అల్లాహ్ తాలా అనుగ్రహం తోనే అసాధ్యమైన కార్యాలను కూడ సుసాధ్యం చేస్తాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ.స) తెలిపినట్లు ! ఈ సాధనమే ప్రపంచమంతయు జయింప చేస్తుంది.

అల్లాహ్ తాలా ఈ దుఆల రోజులను మనకై సమకూర్చినాడు. ఆయన ఇస్లాం, అహ్మదియ్యత్ విజయానికి త్వరగా అవకాశాలను సమకూర్చమని నిరంతరం దుఆలు చేయాలన్న విషయాన్ని మరువకూడదు. మనము ఆం హజ్రత్ (స) పిడికెడు రాళ్ళము కావాలి. అల్లాహ్ తాలా వాటి సహాయానికై కోట్లకొలది రాళ్లను విసిరి అవిశ్వాసులను ఓడించినాడు. అల్లాహ్ తాలా మన బలహీనతలను దూరం చేసి, మన తప్పిదాలను, అలసత్వాన్ని దాచి పెట్టి కేవలం తన అనుగ్రహంతోనే మన లక్ష్యాన్ని చేరుకొనె సామాగ్రిని సృష్టించు గాకా! మన బలహీనత, అలసత్వం వల్ల అల్లాహ్ తాలా ఘనత మరుగున పడరాదు. మన అలసత్వం ఇతరులను ఆనందం పెట్టునదై ఉండరాదు. అల్లాహ్ తాలా స్వయంగా తన అనుగ్రహం ఘనత గౌరవ ప్రదర్శనకై మన బలహీన హస్తాలకు శక్తినిచ్చు గాక!

(మా అఖుజ్ అజ్ ఖుత్బాత్ మహ్మూద్ - సం॥ 18-509-11)

కావున దుఆల వైపు మనము అధిక శ్రద్ధ వహించవలసిన అవసరమున్నది. మనము బలహీనులము, శక్తిహీనులము, కాని పని అధికముగా ఉన్నది. ఈ రోజులలో చాలా ఎక్కువ దుఆలు చేయవలెను. తమ కొరకు కూడా, ఒకరు మరొకరి కొరకు కూడ, జమాఅత్ అభివృద్ధి కొరకు కూడ. శత్రువు అసఫలము, ఓటము కొరకు కూడ. అల్లాహ్ తాలా వైభవము, గోప్పతనము బహిర్గతమగులకు కూడ, ప్రపంచము దైవ ఉనికిని నిరాకరించుచు పోవుచున్నది. అల్లాహ్ తాలాను గుర్తించును గాక! అల్లాహ్ తాలా మన పాపములను బలహీనతలను క్షమించుగాక!

(ఆమీన్)

| అహదీస్ బోధనలు | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజూలుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)***

| అహదీస్ బోధనలు | **"ఒక మునల్మానుడి విశిష్ఠ లక్షణమేమనగా, తన మునల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |
|---|---|

**దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

# జుమా ప్రసంగము

ఖుర్ఆన్ కరీం స్థాయి, ఘనతలు, ఉపకారములను గూర్చి గత కొన్ని వారాలుగా ప్రసంగాలు కొనసాగుచున్నాయి. ఈ క్రమంలోనే ఖుర్ఆన్ దృష్టిలో ధర్మము యొక్క ముఖ్యోద్దేశము ఏమిటి?. మానవ శక్తిసామర్థ్యములపై దాని ప్రభావం ఎలా ఉంటుంది?. ఏ విధముగా ఉండాలి? అనే ఆంశాలను గూర్చి హజ్రత్ హసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు.

ఖుర్ఆన్ కరీం సత్యతను నిరూపించుటకు, స్థాపించుటకు తాను అవతరించాను అనే విషయాన్ని తెల్పుచూ హుజూర్ అలైహిస్సలాం ఒకచోట ఇలా తెలిపారు. “ వాస్తవమేమనగా నేడు ముసల్మానులు ఖుర్ఆన్ షరీఫ్‌ను ఏ మాత్రం అర్థం చేసుకోవడం లేదు. కావున ఖుర్ఆన్ యొక్క సరైన అర్థాలను తెలియజేయలని అల్లాహ్ ఇప్పుడు నిర్ణయించుకున్నాడు. దేవుని దైవవాణి, సువార్తవాణుల ద్వారా ఖుర్ఆన్ షరీఫ్‌ను అర్థం చేయించుటకే అల్లాహ్ తాలా నన్ను అవతరింపజేశాడు.

“ఖుర్ఆన్ వజ్రాలతో నిండిన సంచి వంటింది. కాని ప్రజలు ఈ విషయం పట్ల అజ్ఞానంలో ఉన్నారు. మరల ఇలా తెలిపారు. “ విచారకరమైన విషయమేమనగా ప్రజలు ఉత్సాహాంతో, ఉత్తేజంతో ఖుర్ఆన్ షరీఫ్ వైపు శ్రద్ధను చూపించడం లేదు. ఒక ప్రపంచీకుడు తన ప్రాపంచిక కార్యకలాపాల కోసం, ఒక కవి తన కవిత్వంకోసం ఉత్సాహాంను చూపినట్లుగా ఖుర్ఆన్ షరీఫ్‌ను శ్రద్ధగా పారాయణం చేయడం లేదు. ”

అనగా ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయునప్పుడు ఖుర్ఆన్ కరీంలో ఏదేని విషయాన్ని గమనించినప్పుడు వెంటనే అందుకు తగిన ఆధారాన్ని కూడ అన్వేషించాలి. మరల ఖుర్ఆన్ కరీం యొక్క ఈ ప్రత్యేకతను గూర్చి ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీం ముందు ఎలాంటి మంత్ర తంత్రాలు నిలబడలేవు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మేము ఖుర్ఆన్ కరీంను ప్రవేశపెట్టుతున్నాము. దీనిని చూసి మంత్ర తంత్రాలు కూడ పారిపోతాయి. దీని ముందు ఎలాంటి అసత్యం, మోసం నిలబడదు.

ఖుర్ఆన్ కరీం ఎంతో స్పష్టముగా ఆధారాలను, వాస్తవాలను బహిర్గతపర్చింది. తద్వారా అన్ని రకాల అనుమానాలు, అపోహలను దూరం చేస్తుంది. ఆc అర్థం చేసుకోవడం అందుకు షరతు. అర్థం చేసుకోవడానికి అర్థం చేయించేవారి వాక్యముల నుండి ప్రయోజనంను పొందుటకు తప్పకుండా ప్రయత్నించాలి. మరల ఇలా తెలిపారు. “ నేటి అంధాకారపు కాలానికి అవసరమున్నటు వంటి సత్యబోధనలు, సంపూర్ణ తేజస్సులు అన్నియు సూర్యుని కాంతివలే ప్రకాశించుతున్నట్లుగా ఈ గ్రంథములో గలవు. ’

“ తెలుసుకోవలసిన విషయమేమనగా ఖుర్ఆన్ కరీం ఖచ్చితమైన, నమ్మకమైన దైవ గ్రంథము. అందులో ఒక్క బింధువు, ఒక్క గీతలో కూడ మానవుని ప్రమేయం ఏమి లేదు. అది తన పదాల పరంగా, భావ పరంగా ఖచ్చితముగా దైవ గ్రంథమే. ఇస్లాంకు చెందిన ఏ వర్గము కూడ ఆ గ్రంథమును విశ్వసించనిదే ప్రయోజనం చేకూరదు. ” అనగా దానిని విశ్వసించనిచో విశ్వాసం అనబడదు. “ అందులోని ఒక్కొక్క సూక్తి అత్యున్నత స్థాయి క్రమ పద్ధతిని తనతో కల్గియున్నది. ఆ గ్రంథము దైవవాణికి సజీవ సాక్ష్యం. ”

ఎవరైతే ఖుర్ఆన్ షరీఫ్‌ను ఒక గ్రంథముగా భావిస్తారో అలాంటి వారిని నేను ఇష్టపడను. వారు ఖుర్ఆన్ షరీఫ్‌ను గౌరవించలేదు. ఖుర్ఆన్ షరీఫ్‌ను వివేకాల సంకలనంగా పేర్కొనవచ్చును. ” వివేకంతో నిండియున్నది అని చెప్పుకోవచ్చును. అందులో అసంఖ్యాకమైన వివేకములు ఉన్నాయి. “ ప్రతి చోట అనేక వివేకాంశాలున్నాయి. ఒక బిందువు మరొక బింధువును వేరుచేయునది కాదు. ” దాని క్రమాన్ని తెంపి వేయదు. దానిని ఖండించునది కాదు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 17 మార్చి 2023, (17 అమాన్ 1402 హి.శం) మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్ లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ ـ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ ـ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ـ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ـ
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ـ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ـ
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ـ

ఖుర్ఆన్ కరీం స్థాయి, ఘనతలు, ఉపకారములను గూర్చి గత కొన్ని వారాలుగా ప్రసంగాలు కొనసాగుచున్నాయి. ఈ క్రమంలోనే ఖుర్ఆన్ దృష్టిలో ధర్మము యొక్క ముఖ్యోద్దేశము ఏమిటి?. మానవ శక్తిసామర్థ్యములపై దాని ప్రభావం ఎలా ఉంటుంది?. ఏ విధముగా ఉండాలి? అనే ఆంశాలను గూర్చి హజ్రత్ హసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు. “ మానవుని శక్తి సామర్థ్యములపై ధర్మము ఎలాంటి ప్రభావాన్ని చూపుతుంది? అనే ఆంశంను గూర్చి ఇంజీల్‌లో ఎలాంటి సమాధానం మనకు కనిపించదు. ఎందుకనగా ఇంజీల్ వివేకవంతమైన మార్గముల నుండి దూరముగా ఉన్నది. కాని ఖుర్ఆన్ షరీఫ్ ఎంతో స్పష్టముగా, పదే పదే ఈ సమస్యలకు పరిష్కారంను చూపుతుంది. అనగా మానవ స్వాభావిక గుణగణాలను పరివర్తింప జేయడం ధర్మము యొక్క ముఖ్యోద్ధేశం కాదు. మరియు గొర్రెను మేకగా చేసిచూపడం అంతకన్న కాదు. ” అనగా శక్తులను పూర్తిగా బలహీన పర్చి చూపించడం కాదు. “ వాస్తవానికి మానవ స్వభావంలో ఉన్నటు వంటి శక్తి సామర్థ్యములు, నైపుణ్యాలను ” అల్లాహ్ తాలా అనుగ్రహించినటు వంటి మానవునిలోని శక్తి సామర్థ్యములు“ వాటిని వాటి వాటి అవసరాలకు అనుగుణముగా, సమయస్ఫూర్తితో వినియోగించుటకు మార్గదర్శం చేయడమే ధర్మము యొక్క ముఖ్యోద్ధేశము. అంతేగాని ఒకరి స్వాభావిక శక్తిని మార్చునట్టి శక్తి ధర్మమునకు లేదు. హాc ఆయా శక్తులను వాటి వాటి సమయస్ఫూర్తితో, అవసరాలకు అనుగుణముగా వినియోగించడం కోసం దిశానిర్ధేశం చేస్తుంది. అదే విధముగా కేవలం ఒకే ఒక సుగుణంపై ఒత్తిడిని పెంచకుండా ఉదా॥ క్షమించడం, కరుణించడం అన్ని రకాల శక్తులను వినియోగించుకొను విధానాలను నేర్పిస్తుంది. ” అంతేగాని కేవలం కరిణించుము, మన్నించుము అని బోధించకుండా అవసరాల దృష్ట్యా ఆయా గుణగణాలను వినియోగిచండి అని తెల్పుతుంది. ముఖ్యోద్ధేశము సంస్కరించడం, ఉత్తమముగా తీర్చిదిద్దడం. ఈ లక్ష్యము ఏ విధముగా పూర్తి గావించబడుతుందో ఆయా విధానాలను అనుసరించుటకు ప్రయత్నించవలెను. మరల ఇలా తెలిపారు. కరుణా, క్షమా గుణాలపైనే ఒత్తిడిని పెంచకూడదు. నిజానికి అన్ని రకాల శక్తులను వినియోగించాలని సూచిస్తుంది. “ ఎందుకనగా మానవ స్వభావంలోని ఏ గుణం కూడ చెడుది కాదు. కేవలం ఆయా గుణాలను తప్పుగా లేదా మితిమీరిగా ఉపయోగించడమే చెడుగుణం అనబడుతుంది. కావున ఏ వ్యక్తి కూడ స్వాభావికశక్తి సామర్థ్యముల పరంగా చెడ్డవాడు కాడు. కాని ఆయా గుణాలను తప్పుద్రోవలో వినియోగించడం వలన చెడ్డవాడిగా, ద్వేశించదగిన వాడిగా పేర్కొనబడుతాడు. ”

(సిరాజొద్ధీన్ ఈసాయికే చార్ సవాలోcకే జవాబ్, రుహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 340-341)

అందుకు ఒక చిన్న ఉదాహరణ ఇలా గలదు. శారీరపరంగా బలవంతుడైన

ఒక వ్యక్తి తన బలాన్ని ప్రదర్శించడం కోసం ఇతరులపై దౌర్జన్యం చేస్తున్నచో లేదా అధికారం ఉన్నదని దౌర్జన్యానికి పాల్పడుచున్నచో, ఇతరుల పట్ల సున్నితత్వంతో వ్యవహరించనిచో, సమయ సందర్భాలకు అతీతంగా తన బలప్రయోగాన్ని ప్రదర్శించుచున్నచో, తన బలమును నిరూపించుకోవడానికి ప్రయత్నిస్తున్నచో, తన భయాన్ని ఇతరుల మనస్సులో నింపుటకు ప్రయత్నిస్తున్నచో అలాంటి వ్యక్తిని చెడ్డ వ్యక్తి అని అంటారు. అతని శక్తి సామర్థ్యములు చెడువి కానప్పటికి అతడు వాటిని తప్పుడు విధానాలలో ఉపయోగిస్తున్నాడు. తప్పుడు మార్గాల కోసం ఉపయోగిస్తున్నాడు.

ఖుర్ఆన్ కరీం సత్యతను నిరూపించుటకు, స్థాపించుటకు తాను అవతరించాను అనే విషయాన్ని తెల్పుచూ హుజూర్ అలైహిస్సలాం ఒకచోట ఇలా తెలిపారు. " వాస్తవమేమనగా నేడు ముసల్మానులు ఖుర్ఆన్ షరీఫ్‌ను ఏ మాత్రం అర్థం చేసుకోవడం లేదు. కావున ఖుర్ఆన్ యొక్క సరైన అర్థాలను తెలియజేయలని అల్లాహ్ ఇప్పుడు నిర్ణయించుకున్నాడు. దేవుని దైవవాణి, సువార్తవాణుల ద్వారా ఖుర్ఆన్ షరీఫ్‌ను అర్థం చేయించుటకే అల్లాహ్ తాలా నన్ను అవతరింపజేశాడు. ఖుర్ఆన్ షరీఫ్ బోధనలపై ఎలాంటి ఆరోపణలకు అవకాశమే లేదు. ఖుర్ఆన్ షరీఫ్ ఎంతటి వివేకవంతమైన బోధనలను అందిస్తున్నదనగా తత్వవేత్తలకు కూడ ఆరోపణలు చేయుటకు ఏ మాత్రం అవకాశమే దొరకదు. "

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 167, ఎడిషన్ 1984)

మరల ఖుర్ఆన్ వైభవాన్ని తెల్పుచూ జమాఅత్‌కు ఉపదేశిస్తూ హుజూర్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. "ఖుర్ఆన్ షరీఫ్‌ను శ్రద్ధగా పారాయణం చేయండి. అందులో సర్వం ఉన్నాయి. మంచి చెడులకు సంబంధించిన అన్ని విషయాలు వివరముగా పేర్కొనబడ్డాయి. భవిష్యత్తులో సంభవించే విషయాలు కూడ పొందుపర్చబడ్డాయి. కావున బాగుగా అర్థం చేసుకోండి. ఎలాంటి ఆరోపణలకు అవకాశం లేని సాంప్రదాయ విధానాలను ప్రవేశపెడుతుంది. ఎందుకనగా దీని శుభములు, ప్రతిఫలములు అన్ని తాజ తాజగా లభిస్తున్నాయి. ఇంజీల్‌లో ధర్మమును గూర్చి పరిపూర్ణముగా పేర్కొన బడలేదు. ఆయా బోధనలు ఆయా కాలానికి అనుగుణముగా ఉంటే ఉండవచ్చును. కాని అన్ని కాలములకు, అన్ని పరిస్థితులకు అనుగుణముగా ఆ బోధనలు లేవు. " హజ్రత్ ఈసా అలైహిస్సలాం అవతరించిన కాలంను అనుసరించి ఆయా బోధనలు గలవు. కాని నేటి కాలానికి అనుగుణమగా ఆ బోధనలు లేవు. " కాని ఖుర్ఆన్ మజీద్‌కు ఈ విశిష్టత గలదు. అల్లాహ్ తాలా ఈ ఖుర్ఆన్ షరీఫ్‌లో అన్ని రకాల జబ్బులకు స్వస్థత లభించు మార్గాలను తెల్పినాడు. శక్తి సామర్థ్యములన్నింటికి తగిన క్రమ శిక్షణను ఇచ్చాడు. బహిర్గతమైన చెడును దూరం చేసుకోను విధానాలను నేర్పించాడు. అందుకే ఖుర్ఆన్ కరీం పారాయణంను క్రమం తప్పకుండా చేయండి. దుఆలు కూడ చేస్తూ ఉండండి. ఆయా బోధనలకు అనుగుణముగా తమ నడవడికను మార్చుకోండి."

(మల్ఫూజాత్ సంపుటి 9, పుట 122, ఎడిషన్ 1984)

ఖుర్ఆన్ కరీంను శ్రద్ధతో చదమని తెల్పు చూ హుజూర్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. " దురాచారాలు, చెడు సాంప్రదాయాల నుండి దూరంగా ఉండడం చాలా ఉత్తమం. వీటి వలన నెమ్మది నెమ్మదిగా ధర్మశాస్త్రంలో మారులు చేకూరుతాయి. కావున నూతన పద్ధతులను అన్వేషించి సమయాన్ని వృధా చేసుకునే బదులు ఆ సమయాన్ని ఖుర్ఆన్ షరీఫ్‌ను శ్రద్ధతో పారాయణం చేసుకోవడానికి కేటాయించండి. " (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 266, ఎడిషన్ 1984)

ప్రజలు క్రొత్త క్రొత్త విధానాలను నేర్చుకోవడానికి ప్రయత్నిస్తుంటారు. చిన్న చిన్న పదాలను తెలుసుకొని వాటిని ఉచ్చరిస్తూనే సమయాన్ని గడుపుతారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. అలా కాదు. ఖుర్ఆన్ షరీఫ్‌ను శ్రద్ధతో పారాయణం చేయుటకు సమయాన్ని కేటాయించండి. కొందరు ఒక్కొక్క పదాన్ని ఉచ్చరించడానికే సమయాన్ని కేటాయిస్తుంటారు. వారు ఉచ్చరించే పదాల అర్థాలు కూడ కొన్నిసార్లు కొంత మందికి తెలియవు. పైగా అలా చేయడం వలనే వారి ఆధ్యాత్మికప్రగతికి సోపానం అని వారు భావిస్తుంటారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. వాటికి బదులుగా వారు ఆ సమయాన్ని ఖుర్ఆన్ షరీఫ్‌ను పారాయణం చేయుటకు, ఆలోచించుటకు కేటాయించినచో చాలా ప్రయోజనం చేకూరుతుంది. ఫలితముగా ఆధ్యాత్మిక ప్రగతి కూడ లభిస్తుంది. అహ్మదీయేతర ముసల్మానులలో ఇలాంటి వాటి వలన అనేక చెడులు పొడచూపాయి.

| వర్తమాన ఖలీఫా వాక్యములు | "అల్లాహ్ మరియు అతని ప్రవక్త పట్ల సంపూర్ణ ప్రేమాభిమానాలు లేనంత వరకు ప్రాపంచిక ప్రేమ తగ్గదు, అదే విధముగా మరణించు సమయంలో మానవునికి మనశ్శాంతి లభించదు, మరణ సమయంలో కల్గె ఆందోళన కూడ దూరం కాదు. " (జుమా ప్రసంగం 14 సెప్టెంబర్ 2018) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

కాని కొందరు అహ్మదీయులు కూడ వారి ప్రభావానికి గురైపోతున్నారు. కావున వాటి నుండి దూరంగా ఉండడానికి ప్రయత్నించాలి. ఖుర్ఆన్ షరీఫ్ అనువాదంను , విశ్లేషణలను చదువడానికి సమయాన్ని కేటాయించాలి. వచ్చే వారం గురువారం రోజున కొన్ని ప్రాంతాలలో, మరి కొన్ని ప్రాంతాలలో బుధవారం నుండి రమజాన్ మాసం ప్రారంభం కాబోతుంది. కావున ఈ రమజాన్ మాసంలో మనం ప్రత్యేకించి ఖుర్ఆన్ షరీఫ్ పారాయణం చేయడం మరియు ఖుర్ఆన్ షరీఫ్‌ను అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి.

హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఒకవేళ మనస్సు కఠినముగా ఉన్నచో దానిని కరిగింప జేసుకోవడానికి పదే పదే ఖుర్ఆన్ పారాయణం చేయడం చాలా ఉత్తమమైన విధానం. ఎక్కడెక్కడైతే దుఆల ప్రస్తావన ఉంటుందో అక్కడక్కడ మానవుని మనస్సుకూడ ఆ దైవ కరుణా తనకు కూడ వర్తించినచో బాగుండును అని కోరుకుంటుంది. ఖుర్ఆన్ షరీఫ్ ఒక తోట మాదిరిని పోలి ఉన్నది. ఒక చోట మానవుడు ఒక రకమైన ఫలములను కోసుకుంటాడు. ఆ తరువాత ఇంకా కొంచం ముందుకు వెళ్ళి వేరొక రకమ ఫలములను కోసుకుంటాడు. కావున అన్ని చోట్ల నుండి ఆయా స్థితులకు అనుగుణముగా ప్రయోజనాలను పొందాలను కోరుకోవాలి. "

(మల్ఫూజాత్‌సంపుటి 6, పుట 266, ఎడిషన్ 1984)

హుజూర్ (అ) ఇలా తెలిపారు. అలా చేయడం వలన అనగా మానవుడు సత్కార్యములను ఆచరిస్తూ, దుష్కార్యములను వీడినచో ఆధ్యాత్మికత ప్రగతి చెందుతుంది. అల్లాహ్ తాలా ఆదేశించిన పనులను ఆచరించాలి. చేయకూడదని నివారించిన వాటిని చేయకుండా ఉండడానికి ప్రయత్నించాలి. ఈ విషయాన్ని గ్రహించినచో ఇవే పూల మొక్కలవుతాయి. అలా ఏర్పర్చుకున్న తోటలో మానవుడు నడుస్తుంటాడు.

హుజూర్ మరల ఇలా తెలిపారు. " కొందరు తమ ఆధ్యాత్మిక విజ్ఞానం వలన ఎంతగా హద్దులు మీరిపోయారనగా ఖుర్ఆన్ కరీం యొక్క కొన్ని ఆధ్యాయాలను " ఉదా॥ హుజూర్ (అ) తెల్పినట్లుగా యాసీన్ అధ్యాయంను గూర్చి పలుకుతుంటారు. " ఫలాన పద్ధతిలో చదివినప్పుడే శుభములు చేకూరుతాయి. లేనిచో చేకూరవు అని గట్టిగా చెబుతారు. (మల్ఫూజాత్ సంపుటి 6, పుట 266, ఎడిషన్ 1984) ఇలాంటి పలుకులు దైవత్వపు వాగ్దానం అనబడుతాయి. కావున ఇలాంటి పలుకుల నుండి మనం పూర్తిగా దూరంగా ఉండాలి. ఖుర్ఆన్ కరీం నుండి దూరం ఉండడానికి రెండు కారణాలను తెల్పుచూ మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. మొదటి కారణం ఖుర్ఆన్ షరీఫ్‌ను పఠించడం రాకపోవడం వలన. రెండవది భావాన్ని గ్రహించలేక పోవడం వలన. వీటి అర్థమేమిటి? అని చూసినచో దూరం ఉండడం అనగా ఆచరించక పోవడం. అనగా ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయరాక పోవడం వలన అందులో ఏయే విషయాలు ఉన్నవో తెలియదు. కావున అందుకు అనుగుణముగా మానవుడు ఆచరించలేడు. రెండవది భావాన్ని అర్థం చేసుకోవడం వలన కూడ ఆచరించలేక పోతాడు.

ఈ విషయాన్ని వివరముగా తెల్పుచూ ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ షరీఫ్ నుండి దూరంగా ఉండడానికి రెండు కారణాలుంటాయి. ఒకటి పారయణం చేయడం రాకపోవడం. రెండవది అర్థం చేసుకోకపోవడం. పారయణం చేయలేక పోవడం అనగా దైవగ్రంథాన్ని చదవడం నేర్చుకోకపోవడం. ఉదాహరణకు చూసినచో నేడు అధికులు తమను తాము ముసల్మానులము అని చెబుతుంటారు. కాని వారికి ఖుర్ఆన్ షరీఫ్‌ను చదవడం రాదు. ఈ విషయంలో వారు పూర్తి నిర్లక్ష్యంగా ఏమి పట్టనట్లుగా ఉంటారు. రెండవ విషయానికి వచ్చినచో కొందరు పారాయణం చేస్తారు కాని ఆయా పారాయణపు శుభములను దైవ అనుగ్రహాలను పొందు విషయంలో విశ్వాసాన్ని కల్గియుండరు. కావున ఈ రెండు కారణాలలో ఏ ఒక్కటి ఎదురైనా కూడ వాటిని దూరం చేసుకోవడానికి ప్రయత్నించాలి. " మరల వారు ఇలా తెలిపారు. " ఇమాం జాఅఫర్ ఇలా తెలిపారు. ఈ వాక్యము ఎంత వరకు సత్యమో అల్లాహ్‌కే తెలుసు. నేను ఎంతగా ఖుర్ఆన్‌ను పారాయణం చేస్తాను అనగా వెంటనే దైవవాణి అవతరిస్తుటుంది. ఈ వాక్యము కొంతవరకు సరైనదే అనిపిస్తుంది. " మరల వారు ఇలా తెలిపారు. ఇది నిజమా? కాదా? అల్లాహ్‌కు తెలుసు. కాని ఈ వాక్యము మాత్రం వినడానికి సరైనదే అనిపిస్తుంది. అనగా వారు ఈ వాక్యాన్ని పలికారో లేదో కాని ఇందులో సత్యం ఉన్నది. " ఎందుకనగా ఒకే రకమైన వస్తువు ఒకటి


సాబిర్ బుర్ఖా హౌజ్ ఖాదియాన్



SABIR BURQA HOUSE
ALL TYPES OF READYMADE BURQA
ఫోన్ ద్వారా ఆర్డర్లు పంపినచో బుర్ఖాలు కొరియర్ ద్వారా కూడా పంపబడును
CIVIL LINES ROAD, OPP: FOUR STORY QADIAN
CONTACT NO:98884 45694 (SABIR AHMAD)

మరొకదానిపై ప్రభావాన్ని చూపుతూ తనవైపు ఆకర్షించుకుంటుంది. నేడు ఈకాలంలో ప్రజలు వందలాది అనుబంధాలను వ్రాసిపెట్టారు. షియ్యాలు వేరుగా, సున్నీలు వేరుగా. " హుజూర్ (అ) ఒక సంఘటనను ఇలా తెలిపారు. " ఒకసారి ఒక షియ్యా వ్యక్తి మా తండ్రిగారితో ఇలా అన్నారు. నేను మీకు ఒక వాక్యాన్ని చెబుతాను మీరు దానిని చదువుతూ ఉండండి. ఇక మీకు తహారత్ మరియు వజూ చేసుకోవలసిన అవసరమే ఉండదు. " కేవలం ఒకే ఒక వ్యాక్యము. మీకోసం. అదే మీకు వజూ, అదే మీకు తహారత్. మరల ఇలా తెలిపారు. " ఇస్లాంలో దురాచారాలు, అవిశ్వాసాలు, ఏడుపులు, పెడబొబ్బలు వంటివి ఈ విధముగానే పుట్టుకొచ్చాయి. ఒక వ్యక్తి వాక్యానికి ఖుర్‌ఆన్ కరీంకు ఇచ్చేంతంటి విలువను ఇవ్వడం జరుగుతుంది. అందుకే అనుచరులు అహదీస్‌లను ఖుర్‌ఆన్ కంటే తక్కువ స్థాయిగలవిగా భావించేవారు. " ఆ సంఘటణను ఇలా తెలిపారు. " ఒకసారి హజ్రత్‌ఉమర్ రజి తీర్మాణం చేస్తుండగా ఒక వృద్ధురాలు లేచి నిలబడి హదీస్‌లో ఇలా ఉన్నది అని విన్నవించుకున్నది. " అనగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పినట్లుగా ఉన్నది అని అర్థం. ఇక్కడ ఒక విషయాన్ని గుర్తుంచుకోండి. అహదీస్‌లు తరువాత కాలంలో కూర్పు చేసినా కూడ కొందరు అనుచరులు మాత్రం వాటిని ఆ రోజులలోనే వ్రాసి పెట్టుకునేవారు. " అందుకు వారు రజి ఇలా అన్నారు." హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. " ఒక వృద్ధురాలి కోసం నేను అల్లాహ్ గ్రంథ ఆదేశాలను ప్రక్కన పెట్టలేను."

(మల్ఫూజాత్ సంపుటి 6, పుట 267, ఎడిషన్ 1984)

ఇదొక మహిళ ఉల్లేఖురాలి కథనము. వారు ఇలా తెలిపారు. కాని అల్లాహ్ తాలా గ్రంథపు ఆదేశం అందుకు భిన్నముగా ఉన్నది. అల్లాహ్ గ్రంథములో ఉన్న ఆదేశాలే నిజమైన ఆదేశాలు. అవియే నిజమైన ఆదేశాలు. వాటినే మనం అనుసరించాలి. ఒకవేళ అలా ఆచరించకపోయినచో ఇలా దురాచారాలు అలవాటు అయిపోతుంటాయి. ఈ కారణం చేతనే ముసల్మానులలో దురాచారాలు అధికముగా పెరిగిపోతున్నాయి. ఫలితముగా వారు ఖుర్‌ఆన్ కరీం యొక్క నిజమైన బోధనల నుండి దూరమైపోతున్నారు. ముసల్మానులలో ఈ విషయాలు మనకు కనిపిస్తూనే ఉంటాయి. ఇప్పుడే పైన ఉదాహరణను ఇవ్వడం జరిగింది. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తెలిపారు. వారి తండ్రి వద్దకు ఒక షియ్యా ఉలమా వచ్చి మీకు ఒక వాక్యాన్ని నేర్పిస్తాను మీరు దానిని చదవండి ఇక మీకు వజూ మరియు తహారతుల అవసరమే ఉండదు అని అన్నాడు. ముసల్మానులలో అధికులు మూర్ఖత్వంలోనే ఉన్నారు. పేరుగాంచిన ఉలమాలు వారిని ఎటువైపు రమ్మంటే వారు అటు వైపు వెళుతుంటారు. అందుకే దురాచారాలు పెరిగిపోతున్నాయి. అయినా కూడ ఇంకా మనమే ఖుర్‌ఆన్ కరీంలో మార్పులు చేర్పులు చేస్తున్నామని మనపైనే ఆరోపణలు చేస్తూంటారు.

ముసల్మానుల అభివృద్ధి ఖుర్‌ఆన్‌తోనే ముడిపడి యున్నదనే విషయాన్ని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు. " ఎప్పటి వరకైతే ముసల్మానులు పూర్తి స్థాయిలో ఖుర్‌ఆన్‌ను అనుసరించరో, అనుకరించరో అప్పటి వరకు వారు ఎలాంటి ప్రగతిని సాధించలేరు. ఏ స్థాయిలో వారు ఖుర్‌ఆన్ షరీఫ్ నుండి దూరంగా ఉంటారో ఆదే స్థాయిలో వారు ప్రగతి, అభివృద్ధి నుండి దూరంగా ఉంటారు. ఖుర్‌ఆన్ షరీఫ్‌ను అనుసరించడం వలనే అభివృద్ధి మరియు మార్గదర్శకం లభిస్తుంది. అల్లాహ్ తాలా వ్యాపారం, వ్యవసాయం, వంటి జీవనాధారమైన వృత్తులు అనుమతించ బడిన వాటినుండి దూరంగా ఉండమని ఆదేశించడం లేదు. కాని వాటిపైనే ఆధారపడి ఉండకండి. వాటిని కేవలం ధార్మిక సేవకులుగా భావించండి. వాటి నుండి వచ్చే ఆధాయం కూడ ధార్మిక సేవకురాలిగా ఉండాలనే ఉద్దేశంతోనే జకాత్‌ను కేటాయించడం జరిగింది. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 29–30 ఎడిషన్ 1984)

కావున ఒక విశ్వాసుడు ప్రాపంచిక సాధననే తన జీవిత లక్ష్యముగా మలచుకోకూడదు. నిజానికి అల్లాహ్ తాలా మానవున్ని జన్మింపజేయుటకు గల కారణం సరైన ఆరాధకుడిగా తీర్చిదిద్దడం. అల్లాహ్ తాలా ఆదేశాలకు అనుగుణంగా నడుచుకోవడం. అతని ప్రీతిని పొందుటకు ప్రయత్నించడం. జకాత్‌మరియు అల్లాహ్ తాలా మార్గంలో ఖర్చు చేయడం వంటి ఆదేశాలు కూడ కేవలం వ్యక్తి తన కోరికలను తీర్చుకోవడమే గాకుండా ఆయా ధనమును ధార్మిక ప్రగతికోసం, దేవుని హక్కులను, అతని దాసుల హక్కులను చెల్లించడం కోసం ఖర్చుచేయాలని సూచించడం కోసమే.

మరల వారు ఇలా తెలిపారు. "ఖుర్‌ఆన్ వజ్రాలతో నిండిన సంచి వంటిది. కాని ప్రజలు ఈ విషయం పట్ల అజ్ఞానంలో ఉన్నారు. మరల ఇలా తెలిపారు. " విచారకరమైన విషయమేమనగా ప్రజలు ఉత్సాహంతో, ఉత్తేజంతో ఖుర్‌ఆన్ షరీఫ్ వైపు శ్రద్ధను చూపించడం లేదు. ఒక ప్రపంచీకుడు తన ప్రాపంచిక కార్యకలాపాల కోసం, ఒక కవి తన కవిత్వంకోసం ఉత్సాహంను చూపినట్లుగా ఖుర్‌ఆన్ షరీఫ్‌ను శ్రద్ధగా పారాయణం చేయడం లేదు. " మరల ఇలా తెలిపారు. " బటాలలో ఒక కవి ఉండేవాడు. అతనికి ఒక అభిమానుడు ఉండేవాడు. అతడు ఒకసారి ఒక వాక్యంను పలికాడు. ఆ వాక్యం ఫారసీలో ఉన్నది.

"సబా షర్‌మిందా మే గిర్ద్ దబా రేయే గుల్ నిఘా కర్దన్"

అనగా సబా పువ్వులను చూసినచో అవి సిగ్గుతో ముడుచుకపోతాయి. కాని రెండవ వాక్యం కోసం పూర్తిగా 6 నెలల వరకు అటు ఇటు తిరుగుతూ ఉండేవాడు. చింతించేవాడు. " ఆలోచించేవాడు. తరువాత ఏమి వ్రాయాలని."చివరికి ఒక రోజు ఈ వ్యక్తి ఒక వృద్ధుని బట్టల దుకాణంలో బట్టలు కొనుగోలు చేయడానికి వెళ్ళాడు. శాలివాళ్ళు ఎన్నో బట్టలను చూపించారు కాని అతనికి ఏ ఒక్కటి నచ్చలేదు. చివరికి ఏమి కొనుగోలు చేయకుండానే అతడు లేచి తిరిగి వస్తుండగా ఆ శాలివ్యక్తి " బట్టలను అమ్మేవ్యక్తి దుకాణ దారుడు " కోపగ్రస్తుడై నీవు ఇన్ని బట్టలను చూపించమని అన్నావు. అలా అనవసరంగా ఇబ్బందిని కల్గించావు అని అన్నాడు. అందుకు ఆ వ్యక్తికి రెండవ వాక్యం కూడ గుర్తుకు వచ్చింది. అలా ఆ వ్యక్తి తన కవిత్వపు పంక్తులను పూర్తి చేశాడు.

సబా షర్‌మిందా మే గిర్ద్ దబరూయే గుల్ నిగాకర్‌దన్.

కే రుఖుతు ఘన్‌చరావా కర్దూనత్వానిస్త్ తయే కరదన్

అనగా సబా పువ్వులను చూసినచో సిగ్గుతో ముడుచుకపోతాయి. దాని క్రింద బట్టల ముక్కను పర్చినాను కాని దానిని మడిచివేయలేకపోయాను.

వారు (అ) ఇలా తెలిపారు. " అతడు ఆ వాక్యాన్ని పూర్తి చేయడానికి చాలా కష్టపడ్డాడు. " ఆ కవి " నేడు ఈ ప్రజలు ఖుర్‌ఆన్‌కరీం యొక్క ఒక సూక్తిని కూడ అర్థం చేసుకోవడానికి ప్రయత్నించడం లేదు. అంతగా కష్టపడడం లేదు. " మరల ఇలా తెలిపారు. " ఖుర్‌ఆన్ వజ్రాల సంచి. కాని ప్రజలే దాని పట్ల అజ్ఞానంలో ఉన్నారు.

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 343–344, ఎడిషన్ 1984)

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఖుర్‌ఆన్ కరీంలో ఉన్నటు వంటి రహస్యములు, భవిష్యవాణులు ఇంజీల్ మరియు తౌరాత్‌లో ఎక్కడ ఉన్నాయి?. ఖుర్‌ఆన్ షరీఫ్ కేవలం ఇంజీల్ మరియయు తౌరాత్‌లు వాగ్దానం చేసినట్లుగా వాగ్దానం ఇక్కటే చేయకుండా ఖుర్‌ఆన్ షరీఫ్ తర్కించి అర్థమయ్యేటట్లు చెబుతుంది. " ఆధారాలను చూపిస్తుంది. " అధార రహితముగా లేదా ఖచ్చితమైన సాక్ష్యం లేకుండా ఖుర్‌ఆన్ కరీం ఎలాంటి విషయాన్ని ప్రస్తావించదు. ఖుర్‌ఆన్ కరీంలో అనర్గళత మరియు మృదుతత్వం ఉన్నట్లుగానే ఆకర్షించుతత్వం ఉన్నట్లుగా, దాని బోధనలు కూడ వివేకం మరియు విజ్ఞతతో నిండి దాని ఆధారంలు ప్రభావితంగా ఉంటాయి. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 243–244, ఎడిషన్ 1984)

కావున ఖుర్‌ఆన్ కరీంతో మరెలాంటి గ్రంథము పోటి పడలేదు. ఈ క్రమంలో హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. ఖుర్‌ఆన్ కరీం అన్ని గ్రంథాల కంటే గొప్పది. అదే విధముగా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తలందరి కంటే అత్యున్నత స్థానంను కల్గినవారు.

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 244, ఎడిషన్ 1984)

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దువా ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

అనగా ఖుర్ఆన్ కరీంను పారాయణం చేయునప్పుడు ఖుర్ఆన్ కరీంలో ఏదేని విషయాన్ని గమనించినప్పుడు వెంటనే అందుకు తగిన ఆధారాన్ని కూడ అన్వేషించాలి. మరల ఖుర్ఆన్ కరీం యొక్క ఈ ప్రత్యేకతను గూర్చి ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీం ముందు ఎలాంటి మంత్ర తంత్రాలు నిలబడలేవు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. " గుర్తుంచుకోవలసిన విషయమేమనగా, మేము ఖుర్ఆన్ కరీంను ప్రవేశపెట్టుతున్నాము. దీనిని చూసి మంత్ర తంత్రాలు కూడ పారిపోతాయి. దీని ముందు ఎలాంటి అసత్యం, మోసం నిలబడదు. మన వ్యతిరేకులు చేతులలో ఏమి ఉన్నది. నేడు వారు చేతిలో ఏమి పెట్టుకొని తిరుగుతున్నారు. ఖచ్చితముగా గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఖుర్ఆన్ కరీం గొప్పవైభవోపేతమైన ఆయుధం. దాని ముందు ఎలాంటి అసత్యం కూడ నిలవలేదు. నిలుచుటకు సాహసించదు ఈ కారణం చేతనే అసత్యులు మన ముందు , మన జమాఅత్ సభ్యుల ముందు నిలబడలేరు. ఏ అంశంను గూర్చి చర్చించలేరరు. ఇది ఆకాశ ఆయుధం. ఎన్నడు కూడ త్రుప్పు పట్టని ఆయుధం ఇది. "

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 27,ఎడిషన్ 1984)

మొత్తానికి ఈ విషయం మనకు ఖుర్ఆన్ కరీంను శ్రద్ధతో పారాయణం చేయాలనే అంశం వైపు శ్రద్ధను కనబరుస్తుంది. తద్వారా ఆధ్యాత్మిక మరియు విజ్ఞాన స్థితులు మెరుగు పడుతాయి. వ్యతిరేకుల అభిప్రాయాలను ఖండించవచ్చును.

ఖుర్ఆన్‌ను అనుసరించడం వలన మరియు సంపూర్ణ పద్ధతిలో విధేయతను చూపించడం వలన అల్లాహ్ సామీప్యం లభిస్తుంది అనే విషయాన్ని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు. "మనకు కేవలం ఒకే ఒక ప్రవక్త ఉన్నాడు. మనకు ఒకే ఒక గ్రంథం ఖుర్ఆన్ షరీఫ్ ఉన్నది. ఈ ఖుర్ఆన్ ఆ ప్రవక్తపై అవతరించినది. ఈ గ్రంథాన్ని అనుసరించడం వలన మనకు అల్లాహ్ సామీప్యత లభిస్తుంది. ఈ రోజులలో ఫకీరులు చెబుతున్న విధానాలను, ఆస్థాన పండితులు , దర్గాల వద్ద ఉండే మాంత్రికులు" (మాంత్రికులు అనగా మంత్రాలు గాని కొన్ని ప్రత్యేక దుఆలను గాని ఇతరులకు నష్టం కల్గించడం కోసం నిరంతరం 40 రోజుల వరకు చదువుతుంటారు) మరల ఇలా తెలిపారు. ఈ మాంత్రికుల " దుఆలు, ఉచ్చరణలు, వాక్యాలు అన్ని మానవున్ని సన్మార్గం నుండి దారి తప్పిస్తుంటాయి. కావున మీరు వాటి నుండి దూరంగా ఉండండి. వారందరు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతుల్ అన్బియా అనే ముద్రను చెరుపుటకు ప్రయత్నిస్తున్నారు. తమకంటే వేరు వేరు ధర్మశాస్త్రాలను రూపొందించుకుంటున్నారు. మీరు గుర్తుంచుకోండి. ఖుర్ఆన్ షరీఫ్ మరియు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలను అనుసరించడం మరియు నమాజ్ మరియు ఇతన సాంప్రదాయబద్ధమైన విధానాలను అనుసరించడం కాకుండా మరే విధానము కూడ అల్లాహ్ అనుగ్రహాల, శుభముల ద్వారాలను తెరువుటకు తాళం చెవిగా పనికి రావు. ఈ మార్గాలను కాకుండా నూతన మార్గాలను అన్వేషించువారు మూర్ఖులు. వారు అసఫలీకృతంతోనే మృతి చెందుతారు. వారు అల్లాహ్ మరియు అతని ప్రవక్త యొక్క ఆదేశాలను పాటించని వారు ఒక విధముగా చెప్పదలచినచో వారు ఇతర మార్గాలను అన్వేషించువారు. "

(మల్ఫూజాత్ సంపుటి 5, పుట 125, ఎడిషన్ 1984) (జహాంగిర్ఉర్దూ లుఘత్, పుట 923, జహాంగిర్ బుక్స్ లాహెూర్)

ఖుర్ఆన్ కరీంయొక్క మరొక ప్రత్యేకతను గూర్చి హుజూర్ (అ) ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీం అన్ని మతాలకు చెందిన ప్రవక్తలందరిని తప్పకుండా విశ్వసించాలని ఆదేశించింది. కావున ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ ఎంతో గౌరవ ప్రదమైన గ్రంథము. ఆ గ్రంథము వివిధ జాతుల సంస్కరణకు పునాదులను వేసింది. ప్రతి మతానికి చెందిన ప్రవక్తను విశ్వసించమని ఆదేశించింది. ప్రపంచం మొత్తంలో ఈ ప్రత్యేక కేవలం ఒక ఖుర్ఆన్‌కు మాత్రమే ఉన్నది. ఆ గ్రంథము ప్రపంచాన్ని గూర్చి మనకు ఈ విధమైన బోధనలను ఇచ్చింది. లా నుఫర్రిఖు బైయిన అహదిన్ మిన్‌హుం వ నహ్ను లహు ముస్లిమూన్ (ఆలే ఇమ్రాన్: 85) అనగా ఓ ముసల్మానులారా! మీరు ఇలా ప్రకటించండి. మేము ప్రపంచానికి చెందిన అన్ని మతాల ప్రవక్తలందరిని విశ్వసించుతాము. వారిలో ఎలాంటి భేదభావాలను చూపము. అనగా కొందరిని విశ్వసించుతాము, మరి కొందరిని విశ్వసించము అని అనకుము. " వారు చాలెంజ్ చేస్తూ ఇలా అన్నారు. " ఒకవేళ ఇలాంటి సంస్కారవంతమైన గ్రంథము మరేదైన ఉన్నచో దాని పేరు చెప్పండి. "

(పైఘామే సులహ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 23, పుట 459)

ఖుర్ఆన్ కరీంయొక్క విశిష్టతలో ఒక విశిష్టత ఏమిటనగా, ఖుర్ఆన్ కరీంలో బహిర్గతముగా కూడ ఒక క్రమపద్ధతిని అమర్చబడి ఉన్నది. ఈ విషయాన్ని గూర్చి హుజూర్ (అ) ఇలా తెలిపారు. "ఖుర్ఆన్ కరీం బహిర్గత క్రమపద్ధతిని ఖచ్చితముగా పాటించింది. ఈ విషయాన్ని తెలియజేయుటకు ఖుర్ఆన్‌లోని ఒక పెద్ద అధ్యాయం ఎంతో అనర్గళముగా, సరళముగా ఉన్నది. అందుకు గల కారణమేమనగా క్రమపద్ధతిని కొనసాగించుట కూడ సరళములో ఒక భాగం. ఒక విధముగా చెప్పదలచినచో అత్యున్నతమైన సరళముగా చెప్పుకోవచ్చును. అంతేగాక వివేకతను కూడ కల్గిమున్నది. ఏ వ్యక్తి వాక్యములో క్రమబద్ధత ఉండదో లేదా తక్కువ క్రమబద్ధత ఉంటుందో ఆ వాక్యము సరళమైన వాక్యముగా అనబడదు. " అనగా వ్యాసాన్ని వ్యక్తపర్చునట్టి సరళత, మరియు సందర్భాన్ని అనుసరించి ఉండాలి. ఆ వ్యాసాన్ని పూర్తిగా తెలియ జేయునట్టి పదాలు ఉండాలి. అంతేగాకా ఉచ్చరణకు యోగ్యమైన పదాలను, అలంకారమును వ్యక్తపర్చునట్లుగా కూడ ఉండాలి. పదాలు కూడ క్రమ పద్ధతిగా ఉండాలి. కావున వారు (అ) ఇలా తెలిపారు. అంతేగాని ఇలాంటి వ్యక్తి వాక్యములను ఏ మాత్రం సరళము అనబడదు. " అనగా ఒక వ్యక్తి హద్దును మించిన క్రమబద్ధతను చర్చించినచో అతనిని పిచ్చివాడు అని మాత్రమే అంటారు. ఎందుకనగా ఎవరి ఉపన్యాసమైతే ఒక పద్ధతిగా ఉండదో అందులోని భావం కూడ సరిగా ఉండదు. " అనగా ఒకవేళ క్రమపద్ధతి లేనిచో, అందులో ఎలాంటి అనుబంధం ఉండదు. దీని అర్థం పిచ్చివాడని, మతిస్థిమితం లేనివాడని అర్థం. " అలాంటప్పుడు ఇదెలా సాధ్యం అవుతుంది. అనగా ఖుర్ఆన్ కరీం సరళత, అనర్గళముగాఉంటుందని వాగ్దానం చేసి, అన్ని రకాల సత్యాలను వ్యక్తపర్చుటకు ఆహ్వానిస్తూ ఇలాంటి గొప్ప వాక్యములను ప్రస్తావించి సరళత లేకపోవడం, క్రమపద్ధతి లేకపోవడం సాధ్యమవుతుందా?."

(తర్యాఖుల్ ఖులూబ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 15, పుట 456-457 అనుబంధం)

మొత్తానికి ఖుర్ఆన్ కరీం అల్లాహ్ దైవ గ్రంథము. సరళత, అనర్గళతతో నిండి యున్నది. కావున ఈ గ్రంథం క్రమబద్ధత రహితముగా ఉండడం అనేది అసాధ్యం. ఏ విధముగానైతే కొందరు వ్యక్తులు ఆరోపణలు చేస్తుంటారో. ఆరోపణలు చేయువారు చేస్తుంటారు. ఖుర్ఆన్ కరీం యొక్క రెండు అద్భుతాలను గూర్చి ప్రస్తావించుతూ ఇలా తెలిపారు. హుజూర్ (అ) ఇలా తెలిపారు. ఖుర్ఆన్ షరీఫ్ కాకుండా మరే గ్రంథం కూడ ఆకాశపు కాంతులను పొందుటకు దోహదపడవు. అల్లాహ్ తాలా ఈ లక్ష్యము కోసమే సత్యము అసత్యములో శాశ్వతముగా నిలుచునట్టి ఒక వ్యత్యాసాన్ని స్థిరపర్చినాడు. తద్వారా ఏ కాలంలో కూడ అసత్యం సత్యంతో పోటి పడకూడదు. ముహమ్మదియ్యా సమాజంలో చివరి కాలం వరకు కూడ ఈ రెండు మహత్యములు అనగా ఖుర్ఆన్ కరీం యొక్క వాక్యముల అద్భుతములు మరియు ఖుర్ఆన్ కరీం వాక్యముల ప్రభావంలను అనుగ్రహించాడు. " అనగా ఒకటి ఖుర్ఆన్ కరీంది. మరొకటి ఖుర్ఆన్ వాక్యముల అద్భుతము. మరొకటి వాక్యముల ప్రభావపు అద్భుతం. రెండు అద్భుతాలు గలవు. " వీటి వలన అసత్య ధర్మం మొదటి నుండి లొంగిపోతుంది. ఒకవేళ వాక్యముల అద్భుతమే ఖుర్ఆన్ యొక్క మహత్యమైనచో ఖుర్ఆన్ అద్భుతముల ప్రభావం ఖుర్ఆన్ మహత్యం కానిచో ముహమ్మదియ్యా సమాజపు సంకేతాలు, విశ్వాసపు కాంతులలో దౌర్బల్యం చేసినట్లు అనబడదా?. ఎందుకనగా కృషి మరియు అద్భుతములు వాటి ఉన్నత స్థాయికి చేరుకోలేవు. (బరహీనే అహ్మదియ్యా రూహానీ ఖజాయిన్ సంపుటి 1, పుట 292-293 అనుబంధమునకు అనుబంధము సంఖ్య 1) ఖుర్ఆన్ కరీం యొక్క బోధనల ద్వారా ప్రభావం కూడ ఏర్పడుతుంది. ఒకవేళ నిజంగా ఆ గ్రంథాన్ని అనుసరించినచో..

మరల ఖుర్ఆన్ కరీంను అనుసరించినచో ఈ ప్రపంచంలోనే మోక్షము చిహ్నాలు బహిర్గతము అవుతాయి అనే విషయాన్ని తెల్పుచు హుజూర్(అ) ఇలా పేర్కొన్నారు. " ఖుర్ఆన్ షరీఫ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల విధేయతను ప్రదర్శించుటకు ఒక గొప్ప ఆధారం. ఇది ఎంతగొప్ప గ్రంథమనగా దీనిని అనుసరించడం వలన మోక్షపు సంకేతాలు బహిర్గతం అవుతుంటాయి. ఎందుకనగా ఆ గ్రంథమే ఇరుపక్షాల వారి బహిర్గత మరియు అంతర్గతల ద్వారా తిరస్కరించబడిన మనస్సును పరిపూర్ణతకు చేర్చుతుంది. అనుమానాలు మరియు అపోహలను నివృత్తి చేసి స్వచ్ఛతను అందిస్తుంది. " ఏ ప్రజలలో పనికిమాలిన మనస్థత్వం ఉంటుందో, లోటు ఉంటుందో వారి లోపాలను, వారి బలహీనతలను ఖుర్ఆన్ కరీం కేవలం దూరం చేయడమే గాకుండా వారిని ఉన్నతమైన స్థానానికి చేర్చుతుంది. మరల ఇలా తెలిపారు. " బహిర్గతముగా ఈ విధముగా కూడ అనగా సంక్షిప్తముగా సంభాషిస్తూ, గోప్యతలను, రహస్యములను ప్రస్తావించుతూ ప్రపంచంలో దేవుని సాన్నిహిత్యాన్ని పొందడంలో ఆటంకంగా నిలుస్తాయో, వాటి వలన వందలాది వర్గాలు పుట్టుకొచ్చి విస్తరించుటకు కారణమవుతాయో, అదే విధముగా వందలాది

తప్పుడు మరియు మార్గభ్రష్టత్వపు ఆలోచనలు ప్రజల హృదయాలలో గడ్డకట్టుక పోతాయో వాటి అన్నింటిని వివేకతతో ఖండించు అంశాలు ఈ గ్రంథములో గలవు. " ఖుర్ఆన్ కరీం ఎంతో స్పష్టముగా ఆధారాలను, వాస్తవాలను బహిర్గతపర్చింది. తద్వారా అన్ని రకాల అనుమానాలు, అపోహలను దూరం చేస్తుంది. అట అర్థం చేసుకోవడం అందుకు షరతు. అర్థం చేసుకోవడానికి అర్థం చేయించేవారి వాక్యముల నుండి ప్రయోజనమును పొందుటకు తప్పకుండా ప్రయత్నించాలి. మరల ఇలా తెలిపారు. " నేటి అంధాకారపు కాలానికి అవసరమున్నటు వంటి సత్యబోధనలు, సంపూర్ణ తేజస్సులు అన్నియు సూర్యుని కాంతివలే ప్రకాశించుతున్నట్లుగా ఈ గ్రంథములో గలవు. " నేటి కాలంలో అంధాకారము వ్యాపిస్తుంది. మతాల నుండి దూరంగా ఉంటున్నారు. నిర్లజ్జతతో ఉంటున్నారు. అశ్లీలతలో మునిగిపోతున్నారు. దేవుని నుండి దూరంగా వెళ్ళుతున్నారు. ఇవన్నియు అంధాకారాలు. వాటిని దూరం చేయడానికి మరియు తేజస్సును పొందడానికి ఖుర్ఆన్ కరీం వైపు శ్రద్ధను చూపాలి. అందులో ఇవన్నియు గలవు.

మరల ఇలా తెలిపారు. ఇవన్నియు ఆ గ్రంథములో సూర్యుని వలే ప్రకాశిస్తున్నాయి. సూర్యుని వలే ప్రకాశిస్తుంది. ఇందులో " అన్ని రకాల మానసిక రుగ్మతలకు తగిన వైద్యం అందులో ఉన్నాయి. అన్ని రకాల సత్యవివేకాలు అందులోనే నిండియున్నాయి. భవిష్యకాలంలో బహిర్గతమయ్యే దైవవిజ్ఞానంకు చెందిన గోప్యతలు కూడ ఆ గ్రంథంలో ప్రస్తావించబడ్డాయి. పైగా అంతర్గత పరంగా కూడ ఆ గ్రంథాన్ని పరిపూర్ణముగా అనుసరించినచో మనస్సును పరిశుభ్రం చేస్తుంది. " పరిపూర్ణముగా అనుసరించాలి. అనుసరించాలి. అది కూడ పరిపూర్ణముగా అనుసరించాలి. అప్పుడే మనస్సును పరిశుభ్రం చేస్తుంది. " మానవుడు అంతర్గతముగా అన్ని రకాల మలినాల నుండి పవిత్రుడై అల్లాహ్ తాలాతో అనుబంధాన్ని పెంచుకుంటాడు. " అల్లాహ్ తాలాతో ఒక బంధాన్ని ఏర్పర్చుకుంటాడు. " ఫలితముగా అమోదిత తేజస్సులు వారిపై కురువడం ప్రారంభమైతాయి. దైవానుగ్రహాలు ఏ స్థాయిలో అనుగ్రహించ బడుతాయనగా కష్టాల సమయంలో దుఆలు చేసినప్పుడు పూర్తి స్థాయిలో కరుణ, మన్ననల . " అనగా అల్లాహ్ తాలా చాలా కరుణా, దయాతత్వంలను అనుగ్రహిస్తాడు. "తో దేవుడు వారికి సమాధానం ఇస్తాడు. కొన్ని సందర్భాలలో ఎంత గొప్పగా సమాధానంను ఇస్తాడనగా ఒకవేళ అతడు వెయ్యిసార్లు తన కష్టాలను, బాధలను గూర్చి చెప్పుకున్నచో అతడు కూడ వెయ్యిసార్లు ఎంతో స్పష్టముగా, మధురముగా సరళముగా, శుభప్రదముగా ప్రేమతో సంభాషిస్తుంటాడు. ఆపై వారిపై దైవవాణులను వర్షాల వలే కురిపిస్తుంటాడు. వారి మనస్సులో దైవాభిమానంలను ఎంత గట్టిగా స్థిరపర్చుతాడనగా ఒక శుభ్రమైన అద్దంనకు ఒక సువాసన భరితమైన అత్తరును పూసినట్లుగా ఉంటుంది. ఒక అభిమానం, ఒక ఆసక్తి ఎంతో పవిత్రమైన మాధుర్యాన్ని అనుగ్రహిస్తుంది. అదికఠినమైన మానసికి సంకెళ్ళను కూడ తెంపుతుంది. ఆ బంధనాల నుండి బయటికి తీసుకవస్తుంది. " అనగా మలినం, దుమ్ము దూళిల నుండి, పొగల నుండి బయటికి తెస్తుంది. " ప్రియనేస్తపు చల్లదనాన్ని మరియు మనో ఆనందపు గాలితో అన్ని వేళలలో అన్ని రకాల తాజ తాజ జీవితాన్ని అనుగ్రహిస్తుంది. "

(బరహీనే అహ్మదియ్య, రూహాని ఖజాయిన్ సంపుటి 1, పుట 345-349, అనుబంధమునకు అనుబంధము సంఖ్య 2)

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. ఖుర్ఆన్‌కరీం ఖచ్చిమైన నమ్మకమైన గ్రంథము.

మరల ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ షరీఫ్ అల్లాహ్ గ్రంథము. ఈ గ్రంథాన్ని మించిన మరో నమ్మకమైన, ఖచ్చితమైన గ్రంథము మరెక్కడ లేదు. అది దైవగ్రంథము. ఆ గ్రంథము అన్ని రకాల అనుమానాలు, అపోహల నుండి పవిత్రమైనది."

(రియాయా ముబాహిసాబటాల్వీ వ చక్డాల్వి రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 209)

ఖుర్ఆన్ కరీం ప్రపంచ మతాలన్నింటిని ఒకే మతంగా తీర్చిదిద్దుటకు వచ్చింది అనే విషయాన్ని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు. " అల్లాహ్ తాలా ముందుగా అనేక ప్రాంతాలలో విడివిడిగా ఒక్కొక్క జాతికి ఒక్కొక్క ధర్మశాస్త్రాన్ని పంపించినాడు. ఆ తరువాత ఏ విధముగానైతే అల్లాహ్ ఒక్కడే అదే విధముగా మతాలన్నింటిని ఒకే మతంగా సమీకరించనున్నాడు. అప్పుడు అందరిని ఒకటిగా చేయడం కోసం ఖుర్ఆన్‌ను అవతరింపజేశాడు. ఆపై ఒకానొక కాలంలో అల్లాహ్ తాలా జాతులన్నింటిని ఒకేజాతిగా ఏకం చేయునని, దేశాలన్నింటిని ఒకే దేశంగా మార్చునని, భాషలన్నింటిని ప్రక్కకు పెట్టి ఒకే భాషకు ప్రాధాన్యతను ఇప్పించును అని భవిష్యవాణి కూడ చేశాడు. "

(నసీమే దావత్, రూహాని ఖజాయిన్ సంపుటి 19, పుట 428)

వివిధ రకాల మతాలు ఎందుకు ఆవిర్భావంలోకి వచ్చాయి? అని ప్రజలు ప్రశ్నిస్తుంటారు. అందుకు కారణం ఆ కాలంలోని ప్రజలకు అంతటి వివేకం, విజ్ఞత, సంప్రదింపులకు కావలసిన సాధనాలు అందుబాటులో లేకుండెను. కావున వారు ఆయా కాలములకే పరిమితమై పోయారు. అందుకే పూర్వ కాలంలో వేరువేరుగా అవతరింపజేశాడు. కాని నేటి కాలంను చూసినచో అందరు ఒకే చోట సమావేశం అవుతున్నారు. కావున అందరి కొరకు ఒక సంపూర్ణ ధర్మశాస్త్రము ఖుర్ఆన్ కరీం రూపంలో మనకు పంపబడింది. మరల ఇలా తెలిపారు. దేశాలన్నింటిని ఒకే దేశం వలె ఏకం చేయబడును. అన్ని భాషలలో ఒకేభాషకు ప్రాధాన్యతనివ్వబడును. కావున నేడు చూసినచో ప్రపంచం ఒక కుగ్రామంను పోలినట్లుగా ఉన్నది. ప్రపంచం అంతయే ఒకే దేశంగా ఉన్నది. ఒకే నగరంను పోలినట్లు ఉన్నది. మొత్తానికి ప్రపంచంలో ఎన్నో భాషలు ఉన్నప్పటికి , అనేక భాషలను మాట్లాడుతున్నప్పటికికాని ప్రపంచంలో ముసల్మానులు ఎక్కడ ఉన్నా కూడ ఏ జాతివారు ఇస్లాంను స్వీకరించిన కూడ, వారందరు ఖుర్ఆన్ కరీంను ఆ గ్రంథ భాషలోనే అనగా అరబి భాషలోనే పారాయణం చేస్తుంటారు. అదే విధముగా 5 పూటలకు చెందిన నమాజ్‌లలో కూడ అరబిభాషనే ఉపయోగిస్తుంటారు.

ఖుర్ఆన్ కరీం గత గ్రంథాలు మరియు పూర్వపు ప్రవక్తలపై ఉపకారం చేసింది అనే విషయాన్నితెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు. " ఖుర్ఆన్ షరీఫ్ పూర్వపు గ్రంథాలపై, పూర్వపు ప్రవక్తలపై ఎంతో ఉపకారం చేసింది. గాథల రూపంలో ఉన్నటు వంటి వారి బోధనలలో వివేకతను చాటిచెప్పింది. నేను నిజాన్ని చెబుతున్నాను. ఏ వ్యక్తి కూడ ఖుర్ఆన్ షరీఫ్‌ను పారాయణం చేయకుండా కేవలం ఆయా కథలు మరియు గాథల వలన మోక్షము పొందలేడు. ఎందుకనగా ఖుర్ఆన్ కరీం ఒక్కటే గొప్ప వైభవంతమైనది. ఇన్నహూ లఖౌలున్ ఫస్‌లున్ వ్వమా హువబిల్ హజ్‌లి (అత్తారీఖ్: 14-15) ఆ గ్రంథము తూకం, జీవితాన్ని సమర్పించునది. స్వస్థత చేకూర్చునది, కరుణామయమైనది. ఖుర్ఆన్ షరీఫ్‌ను పారాయణం చేస్తూ వాటి బోధనలను కేవలం గాథలుగా భావించునట్టి వ్యక్తి అతడు ఖుర్ఆన్‌ను పారాయణం చేయలేదు. ఆ గ్రంథాన్ని అవమాన పర్చినాడు. మనం వ్యతిరేకులు మనలను వ్యతిరేకించుటలో ఎందుకు ఇంత తీవ్రతను చూపుతున్నారు?. ఖుర్ఆన్ షరీఫ్‌ను గూర్చి అల్లాహ్ తాలా తెల్పినట్లుగా అది తేజస్సును కల్గిన గ్రంథము, విజ్ఞత, వివేకము కల్గియున్న గ్రంథము. కావున మనం కూడ ఆ గ్రంథాన్ని అలాగే చూడాలని అనుకుంటున్నాము. కాని మన వ్యతిరేకులు మాత్రం ఖుర్ఆన్ షరీఫ్‌ను ఒక సాధారణ గాథల పుస్తకముగా చూపించుటకు ప్రయత్నిస్తున్నారు. కావున మనం ఆ విషయాన్ని తట్టుకోలేక పోతున్నాము. ఖుర్ఆన్ షరీప్ ఒక సజీవ గ్రంథమని, తేజస్సుతో నిండియున్న గ్రంథమని అల్లాహ్ తాలా తన అనుగ్రహంతో నాకు తెలిపాడు. అందుకే నేను వారి వ్యతిరేకతలను కూడ పట్టించుకోవడం లేదు. "

(మల్ఫూజాత్ సంపుటి 3, పుట 155, ఎడిషన్ 1984)

ఖుర్ఆన్‌కరీం వైభవాన్ని తెల్పుచూ హుజూర్ (అ) ఇలా పేర్కొన్నారు. " ఖుర్ఆన్ కరీం వైభవంను గూర్చిగల గొప్ప గొప్ప ఆధారాలలో ఒక ఆధారం ఆ గ్రంథములో వైభవంతమైన బోధనలు పొందుపర్చబడ్డాయి. వాటి కోసం తౌరాత్ మరియు ఇంజీల్‌లో అన్వేషించడం వృథా ప్రాయసయే. " వ్యర్థమే. అవి అక్కడ లభించవు. " ఒక తక్కువ మరియు ఉన్నతమైన వ్యక్తి తన తన స్థోమతకు అనుగుణముగా వాటిని గూర్చి ఆలోచించుతాడు. "

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 381, ఎడిషన్ 1984) ఖుర్ఆన్‌కరీం బోధనల నుండి.

మొత్తానికి ఖుర్ఆన్ బోధనల అర్థాన్ని మరియు భావాలను ప్రతి ఒక్కరు శ్రద్ధతో పఠించుటను అలవర్చుకోవాలి. తద్వారా అల్లాహ్ తాలా యొక్క గ్రంథము అలంకరణ కూడ మనకు తెలుస్తుంది. ఖుర్ఆన్ కరీంలో ఉన్నటు వంటి ఆదేశాలను, నివారణలను గూర్చి వివరిస్తూ హుజూర్‌అలైహిస్సలాం ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ షరీఫ్ మొదటి నుండి చివరి వరకు సత్కార్యములు మరియు నిషేదితములతో కూడిన ఆదేశాలను కల్గియున్నది. అంతేగాకా దైవాదేశాల వివరణలు కూడ అందులో ఉన్నాయి. కొన్నివందల రకరకాల ఆదేశాలు వివిధ భాగాలలో పేర్కొనడం జరిగింది. " (మల్ఫూజాత్ సంపుటి 8, పుట 374 ఎడిషన్ 1984)

మరొక చోట హుజూర్ (అ) ఇలా తెలిపారు. ఖుర్ఆన్ కరీం పారయణం చేస్తూ ఆయా ఆదేశాలను అన్వేషించాలి. ఆ తరువాత వాటిని తమ జీవితపు భాగాలుగా మార్చుకోవాలి. అప్పుడే మనం అల్లాహ్ తాలా యొక్క ఈ గ్రంథము నుండి నిజమైన ప్రయోజనాన్ని పొందగలము. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 376, ఎడిషన్ 1984)

ఖుర్ఆన్ కరీం యొక్క ఉపకారంను గూర్చి తెల్పుచూ మరొకచోట హుజూర్ (అ) ఇలా తెలిపారు. " తెలుసుకోవలసిన విషయమేమనగా ఖుర్ఆన్ కరీం ఖచ్చితమైన, నమ్మకమైన దైవ గ్రంథము. అందులో ఒక్క బింధువు, ఒక్క గీతలో కూడ మానవుని ప్రమేయం ఏమి లేదు. అది తన పదాల పరంగా, భావ పరంగా ఖచ్చితముగా దైవ గ్రంథమే. ఇస్లాంకు చెందిన ఏ వర్గము కూడ ఆ గ్రంథమును విశ్వసించనిదే ప్రయోజనం చేకూరదు. " అనగా దానిని విశ్వసించనిచో విశ్వాసం అనబడదు. " అందులోని ఒక్కొక్క సూక్తి అత్యున్నత స్థాయి క్రమ పద్ధతిని తనతో కల్గియున్నది. ఆ గ్రంథము దైవవాణికి సజీవ సాక్ష్యం. " అనగా పదే పదే పారాయణం చేయునట్టి దైవవాణితో కూడిన గ్రంథము. " ఆ గ్రంథపు ప్రతి అక్షరం లెక్కించబడింది. ఆ గ్రంథము తన వైభవ దృష్ట్యా కూడ మార్పులు చేర్పుల నుండి సురక్షితముగా ఉన్నది. "

(ఇజాలే అవ్హాం, రుహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 384)

ఆయా సూక్తుల క్రమపద్ధతిని చూసినచో అది కూడ ఒక అద్భుతంల కనిపిస్తుంది. ఆ అద్భుతం ఎన్నడు మారదు. ఎవరైన చేసినా కూడ ఖుర్ఆన్ కరీం లో మార్పులు జరిగాయి అని ఎలా చెప్పగలడు. ఒకవేళ ఖుర్ఆన్ కరీంలో మార్పులు చేర్పులు జరిగినచో అది దాని అసలు రూపంలో ఎన్నడు ఉండదు. అందులోని అంశాలు కూడ అదే క్రమ పద్ధతిలో ఉండవు. మరల ఖుర్ఆన్ కరీం యొక్క పదాల ఆంతర్యం మరియు అర్థాల విశిష్టతను గూర్చి తెల్పుచూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ కరీంలో పొందుపర్చబడిన ఆంతర్యాలు, భవిష్యవాణులు కూడ ఆయా కాలానికి అనుగుణముగానే వెలువడుతాయి. ఉదా" నేడు మనం ఉన్న కాలాన్ని చూసుకున్నచో దజ్జాలి తెగలకు భిన్నముగా వివేక వంతమైన దైవ గ్రంథ విజ్ఞాన అవసరం మనకు ఉన్నదో అట్టి ఆ వశ్యకత ఈ దజ్జాలీ తెగలను చూడని ప్రజలకు అవసరమే లేకుండెను. కావున ఆ విషయాలు వారిపై గోప్యముగా ఉన్నాయి మన కోసం బహిర్గతమైనాయి. "

(ఇజాలే అవ్హాం రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 451)

అంశాలు, సమయం సందర్భంలకు అనుగుణముగా, కాలాన్ని బట్టి ఆ గ్రంథములో నుండి వెడువడుతాయి. వీటి ఆవశ్యకత ఆయా కాలంలో అవసరం లేకుండెను. నేటి కాలంలో విశ్లేషించబడిన అంశాలను దృష్ట్యా చూసినచో నేటి పరిస్థితు అందుకు అనుగుణముగానే ఉన్నాయి. నేడు జరుగుతున్న పరిణామాలు నేటి కాలానికి అనుకూలముగా ఉన్నాయి. ఇవన్ని ఖుర్ఆన్ కరీం నుండే సేకరించడం జరుగుతుంది. ఈ గ్రంథమును ఆధారం చేసుకొనియే విశ్లేషణలు చేస్తుంటారు. ఆయా పదాలను క్షుణ్ణముగా పరిశీలించినప్పుడే వాటిలో భావాలు, అర్థాలు వెలువడుతాయి. కావున ఇలాంటి గ్రంథమే ప్రళయ దినము వరకు కొనసాగు గ్రంథము అనబడుతుంది. అవసరాన్ని బట్టి అర్థాలుమరియు భావాలు వెలువడుతాయి. మరల ఖుర్ఆన్ కరీం యొక్క అలంకరణను గూర్చి ప్రస్తావించుచూ హుజూర్ అ ఇలా పేర్కొన్నారు. అంతర్గతపరమైన భావాలు ఖుర్ఆన్ కరీం ఉనికి మరియు అహదీస్‌ల మరియు స్పష్టమైన సంకేతాల ద్వారా నిరూపించబడుతాయో అవి అనవసరంగా ఎన్నడు కూడ బహిర్గతం కాలేవు. నిజానికి చూసినచో వాస్తవానికి ఈ ఆధ్యాత్మిక అద్భుతపు బహిర్గత యొక్క ఆవశ్యకత అధికముగా ఉన్నప్పుడే ఈ ఖుర్ఆన్ మహత్యం ఇలాంటి సమయంలోనే తమ ప్రత్యేకతను ప్రదర్శిస్తుంది."

(ఇజాలే అవ్హాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 465)

వివేకవంతమైన బోధనలు లభిస్తాయి, సరైన హదీస్‌ల ద్వారా కూడ వాటిని నిరూపించడం జరుగుతుంది. మరియు స్పష్టమైన సూక్తులు కూడ వాటి సత్యతకు ఆధారంగా నిలుస్తాయి.

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ షరీఫ్‌లో అన్ని అంశాలు పొందుపర్చబడ్డాయి. కాని దివ్వదృష్టి లేనంత వరకు ఏమియు లభించదు. " అందుకు దివ్వ దృష్టి షరతు. "ఖుర్ఆన్ షరీఫ్‌ను పారాయణం చేసేవారు ఒక సంవత్సరం నుండి మరొక సంవత్సరానికి వెళ్ళినప్పుడు వారు గత సంవత్సరాన్ని బాల్యముగా భావిస్తుంటారు. ఎందుకనగా ఇది దైవ గ్రంథము. ఇందులో అభివృద్ధి కూడ ఇలాగే ఉంటుంది." అంతేగాని మేము ఒకసారి చదివాము. కావున సర్వంను తెలుసుకున్నాము అని కాదు. వాస్తవానికి ఒక సంవత్సరం శ్రద్ధతో పఠించినప్పుడు రెండవ సంవత్సరంలో అడుగు పెట్టినప్పుడు మరోకసారి శ్రద్ధతో పఠించుటకు ప్రయత్నిస్తాడు. అప్పుడు నేను గతంలో పఠించినది అంత ఎక్కువ విజ్ఞానంకాదు అవి పిల్లలు నేర్చుకునే విషయాలు అని, ప్రారంభ కాలపు విజ్ఞానం అని, అదే తనకు అర్థమైనదని తెలుసుకుంటాడు. ఇప్పుడు నేను అసలైన బోధనల వైపు అడుగులు వేస్తున్నాను అని భావించి ఆ విధముగా ప్రతి సంవత్సరం ప్రగతి చెందుతూ వెళుతుంటాడు. మరల ఇలా తెలిపారు. " ఎవరైతే ఖుర్ఆన్ షరీఫ్‌ను ఒక గ్రంథముగా భావిస్తారో అలాంటి వారిని నేను ఇష్టపడను. వారు ఖుర్ఆన్ షరీఫ్‌ను గౌరవించలేదు. ఖుర్ఆన్ షరీఫ్‌ను వివేకాల సంకలనంగా పేర్కొనవచ్చును. " వివేకంతో నిండియున్నది అని చెప్పుకోవచ్చును. అందులో అసంఖ్యాకమైన వివేకములు ఉన్నాయి. " ప్రతి చోట అనేక వివేకాంశాలున్నాయి. ఒక బిందువు మరొక బింధువును వేరుచేయునది కాదు. " దాని క్రమాన్ని తెంపి వేయదు. దానిని ఖండించునది కాదు. " కాని దు:ఖము, బాధ, ఈర్ష్యా అసూయ, కోపం వంటి స్వాభావాలు గలవారికిఖుర్ఆన్‌తో ఎలాంటి సంబంధం లేదు. ఇలాంటి వారిపై ఖుర్ఆన్ షరీఫ్ తెరువబడదు. "

(మల్ఫూజాత్ సంపుటి 2, పుట 221 ఎడిషన్ 1984)

అనగా శ్రద్ధతో పారాయణం చేయువారు, పవిత్రులు, అల్లాహ్ తాలా అభయంలో చేరువారు, అతని నుండి విజ్ఞానంను పొందాలని దుఆలు చేసేవారు అలాంటి వారిపైనే ఖుర్ఆన్ బోధనల వాస్తవాలు తెరువబడుతాయి.

మరల ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ కరీం నిస్సందేహముగా వాస్తవాలను, విజ్ఞానంలను కల్గియుండి అన్ని కాలాలలో దురాచారాములను ఎదుర్కొంటుంది. ఈ భవధీయుని మనస్సు అందుకుసంబంధించిన దృశ్య శుభములు, వివేకములతో నిండియున్నది. " నేటి కాలంలో మన కాలంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంపైనే ఖుర్ఆన్ కరీం బోధనల వాస్తవాలు, ఆంతర్యాలు తెరువబడ్డాయి. హుజూర్ (అ) రచనల ద్వారా ఈ విషయం మనకు ఇంకా స్పష్టముగా తెలుస్తుంది. వాటిని చదివినచో ఖుర్ఆన్ కరీం యొక్క విశిష్టతలు, ప్రత్యేకతల మరియు బోధనలు, వివేకాలపరిజ్ఞానం మరింతగా పెరుగుతుంది. మరల ఇలా తెలిపారు. "నిస్సందేహముగా మన శ్రేయస్సు కోసం, మన విజ్ఞాన ప్రగతి కోసం, మన శాశ్వత విజయాల కోసం మనకు ఖుర్ఆన్‌ను అందించడం జరిగింది. దాని ఆంతర్యాలు, గోపత్యలు అసాధారణమైనవి. అవి మనస్సు పవిత్రం చేయబడిన తరువాతయే కాంతులు వెదజల్లుతున్నట్లుగా బహిర్గతం అవుతుంటాయి. " మరల ఇలా తెలిపారు. " అల్లాహ్ తాలా ఏ జాతితో మనలను తలపడునట్లు చేశాడో ఆ జాతిపై ఖుర్ఆన్ ద్వారానే విజయాన్ని ప్రసాదించాడు. ఆ గ్రంథము ఒక నిరక్ష్యరాసుడనీ, అనాగరికుడిని సంతృప్తి పరుస్తుంది. అదే విధముగా ఒక తత్వవేత్తను కూడ విజ్ఞాన పరంగా సంతృప్తి పరుస్తుంది. ఆ గ్రంథాన్నిఒక వర్గం కోసమే అవతరింపజేశాడని, రెండవ వర్గాన్ని దానినుండి దూరం చేశాడని కాదు. నిస్సందేహముగా అందులో ప్రతి ఒక్క వ్యక్తి మరియు ప్రతీ కాలము మరియు ప్రతీ సామర్థ్యం గలవారి కొరకు కూడ వైద్యాన్ని సమకూర్చాడు. ఎవరైతే దుష్ట స్వభావం మరియు దుర్గుణాలను కల్గిలేరో వారు తప్పకుండా ఖుర్ఆన్ వైభవాన్ని విశ్వసించుతారు. " అనగా తమ జీవిత పరమార్థాన్ని అర్థం చేసుకోలేని వారు, తెలివి తక్కువ వారు, అభివృద్ధి కి బదులుగా దివాల వైపు వెళ్ళువారు , ఆధ్యాత్మిక పరంగా తక్కువ పరిజ్ఞానంను కల్గినవారు ఇలాంటి వారికి ఖుర్ఆన్ ఎలాంటి ప్రయోజనాన్ని చేకూర్చదు. కాని ఒకవేళ వారు అలా లేనిచో వారు అట్టి వైభవాన్ని విశ్వసించుతారు. తప్పనిసరి అనిభావిస్తారు. కావున వారు విశ్వసించుతారు. " పైగా వాటి శుభముల నుండి ప్రయోజనాన్ని పొందుతారు.'"

( అల్ హఖ్ లుధియాన, రూహాని ఖజాయిన్ సంపుటి 4, పుట 110)

మరల ఇలా తెలిపారు. " ఖుర్ఆన్ కరీం ఒక్కటే అన్ని రకాల మార్గదర్శకాల పరంగా సరైనదని, సంపూర్ణ స్థాయి స్వచ్ఛతను, మరియు మానవ చేర్పుల రహితముగా ఉన్నదని అల్లాహ్ తాలా నాకు తెల్పినాడు. " అల్లాహ్ తాలా హుజూర్ (అ) కు తెలిపాడు.

(అర్బయీన్, సంఖ్య1, రూహాని ఖజాయిన్ సంపుటి 17, పుట 345)

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. " స్వాభావిక విజ్ఞానం ఎంత అభివృద్ధి చెందుతుందో, ఎంతగా విద్యావిధానం తన ప్రభావం చూపుతుందో అంతగా ఖుర్ఆన్ వైభవం ఈ ప్రపంచంలో సుస్థిర పడుతుంది అనేది నా అభిమతం. " (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 87 ఎడిషన్ 1984) కావున మన ప్రాపంచిక విద్యలో ఏ వ్యక్తి అయినా పరిశోధనలు చేస్తున్నచో ఆ వ్యక్తి ఖుర్ఆన్ కరీం నుండి సహాయం తీసుకోవలెను. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన చాలా మంది ఇలా సహాయాన్ని తీసుకుంటున్నారు. తమ తమ వ్యాసాలను వ్రాస్తున్నారు. అలా ఖుర్ఆన్ కరీం యొక్క వైభవాన్ని నిరూపిస్తున్నారు. అందులో ఏ విధముగా ఖుర్ఆన్ విద్యలు దాగియున్నాయి అని తెల్పుచున్నారు.

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2023-2025, Vol. 8. Thursday, 06 JUL 2023 Issue No. 27.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.600/- (Per Issue: 12/- ) (WEIGHT: 20-50, grms / issue)

డాక్టర్ అబ్దుల్ సలాం గారు కూడ ఎల్లప్పుడు ఈ విధానంను అనుసరించే పరిశోధనలు చేసేవారు. మరల వారు (అ) ఇలా తెలిపారు. “ ఖుర్ఆన్ షరీఫ్ నిస్సందేహముగా అసాధారణమైన పరిదిని, విజ్ఞతలను కల్గియున్నది. అన్ని కాలాల అవసరాలను సంపూర్ణ స్థాయిలో తీర్చుతున్నది.”

(ఇజాలే అవ్‌హాం, భాగం 1, రూహానీ ఖజాయిన్ సంపుటి 3, పుట 261)

మరల ఇలా తెలిపారు. “ ఏయే వివేకాలు, విజ్ఞతలు, సంపూర్ణతలు, పరిపూర్ణతలు సరళతలు, ఖుర్ఆన్ షరీఫ్‌లో పొందుపర్చబడ్డాయో అవన్నియు పరిపూర్ణ స్తాయిలోలభిస్తాయి. ఇలాంటి వైభవం, స్థానం మరే గ్రంథానికి లభించలేదు. ”

(తవాజిమరామ్, రూహానీ ఖజాయిన్ సంపుటి 3, పుట 86)

మరల ఇలా తెలిపారు. “ ఖుర్ఆన్ షరీఫ్‌ను అల్లాహ్ తాలాయే శ్రేష్టమైనదని తెలిపాడు. అందుకే వమన్ యుఅతల్ హిక్‌మత ఫఖత్ ఊతియ ఖైరన్ కసీరన్ (బఖ్రాఅహ్:270) కావున ఖుర్ఆన్ షరీప్ విద్య మరియు వివేకపు సంపదలను కల్గియున్న ఖజాన వంటింది. అల్లాహ్ తాలా ఖుర్ఆన్ విజ్ఞతలను, విద్యలకు కూడ ధనము అనే నామకరణం చేశాడు. ప్రపంచ శుభములు కూడ దీనితోనే వస్తాయి. ” (మల్ఫూజాత్ సంపుటి 2, పుట 328 ఎడిషన్ 1984)

మరల హెచ్చరిస్తూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ ఖచ్చితముగా గుర్తుంచుకోండి. పాపాములను వీడని వారు తప్పకుండా ఒకరోజు దిక్కుమాలిన చావు చస్తారు. ప్రపంచం ఈ పాపము అనే విషయం వలన చనిపోకూడదు అని అల్లాహ్ తాలా ప్రవక్తలను, సందేశహరులను, తన చివరి గ్రంథమైన ఖుర్ఆన్‌ను అవతరింపజేశాడు. తద్వారా వాటి ప్రభావంతో మరణం నుండి మోక్షము పొందవలెనని ఆకాక్షించెను. ”

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 185, ఎడిషన్ 1984)

కావున ప్రతి అహ్మదీయుడు తన స్థితిగతులను ఖుర్ఆన్ కరీం బోధనలకు అనుగుణముగా మార్చుకోవడానికి ప్రయత్నిస్తూనే ప్రపంచానికి కూడ ఈ విషయాన్ని తెలియజేయాలి. ఆధ్యాత్మిక మరియు మానసిక మరణాల నుండి వారిని కాపాడాలి. హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఖాతముల్ అన్బియా. ఖుర్ఆన్ షరీఫ్ ఖాతముల్ కుతుబ్. ఇకపై మరెలాంటి కలిమా గాని మరో విధమైన నమాజ్ గాని రావు. ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం చేసి చూపిన విధానం, నేర్పించిన విధానం, ఖుర్ఆన్ కరీంలో ఉన్న బోధనలను వీడినచో మోక్షము ఎన్నడు లభించదు. వాటిని వీడిన వారు నరకానికి వెళుతారు. ఇదే మా అభిమతం, సిద్ధాంతం.”

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 252, ఎడిషన్ 1984)

ఇలాంటి విశ్వాసాన్ని, అభిమతాన్ని కల్గినవారు ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు ఖుర్ఆన్ షరీఫ్‌ను ఏ విధముగా అవమానిస్తుంటారు?. ఈ వాస్తవం ముస్లిం సమాజానికి అర్థమైనచో ఎంత బాగుండునో?. వారందరు దుష్ట ఉలమాల సంకేళ్ళ నుండి బయటికి వచ్చేవారు. ఈ కాలపు ఇమాంను గుర్తించి వారిని స్వీకరించేవారు.

మరల హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ సత్య విధానాలను గుర్తించుటకు, నమ్మకం కల్గిన సిద్ధాంతాల అవగాహన వలన మోక్షము లభించునట్టి ఖచ్చితమైన, నమ్మకమైన మరియు సులువైన మార్గం ఖుర్ఆన్ షరీఫ్ ఒక్కటే. ”

(బరాహీనే అహ్మదియ్య, రూహానీ ఖజాయిన్ సంపుటి 1, పుట 77)

మరల ఇలా తెలిపారు. “ అల్లాహ్ తాలా ఇలా తెలిపాడు. ఇన్నా నహనూ నజ్జల్‌న జ్జిక్‌ర వ ఇన్నా లహూ లహాఫిజూన్ (అల్ హజర్:10) అనగా మేమే ఆ ఖుర్ఆన్ గ్రంథమును అవతరింప జేశాము, మేమే దానిని కాపాడుకుంటాము. అనగా ఆయా సూక్తులకు తప్పుడు అర్థాలు వాక్యానించినచో మేము మా సంఘసంస్కర్తలను అవతరింపజేసి వాటిని సరి చేస్తాము. ” కావున అల్లాహ్ తాలావాగ్దానం మేరకు నేటి కాలపు ఇమాంగా హ్రజత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాతు వస్సలాంను అవతరింపజేశాడు.

హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ అల్లాహ్ తాలా యొక్క ఈ వాగ్దానంను శ్రద్ధగా పరిశీలించండి. ఆపై ప్రపంచ పరిస్థితులు ఎలా ఉన్నాయో చూడండి!. అన్య మతస్థులు మిమ్ములను పట్టుకొని మీ ధర్మం నుండి మిమ్ములను వేరు చేస్తున్నారు. దజ్జాల్ కార్యకలాపాలకు ఆజ్యం పోస్తున్నారు. కాని మీరు అవతరించిన మసీహ్ మరియు మహ్‌దీనే దజ్జాల్ అని పిలుస్తూ ముస్లిం ప్రపంచాన్ని వారి నుండి దూరం చేయుటకు ప్రయత్నిస్తున్నారు. హుజూర్ అ మరల ఇలా తెలిపారు. మీరు నా గురించి ఆలోచించకండి. నేను వచ్చాను, వాగ్దానం చేశాను అని ఆలోచించకండి. కాలాన్ని చూడండి!. ఈ శతబ్ధాపు ప్రారంభం నుండి బాహ్యదాడులను, అంతర్గత కలహాలను చూసి మీరే ఆలోచించండి. అప్పుడు మీరే చెప్పండి మీకు దజ్జాల్ అవసరం ఉన్నదా? మసీహ్ మౌవూద్ అవసరం ఉన్నదా?. హుజూర్ (అ) మరల ఇలా తెలిపారు. అసూయ చాలా చెడ్డ దరిద్రం. ఇలాంటి అసూయ పరులు ఏ ప్రవక్తను స్వీకరించలేదు. ”

(మల్ఫూజాత్ సంపుటి 7, పుట 230, ఎడిషన్ 1984)

అల్లాహ్ తాలా ముసల్మానులకు వివేకాన్ని ప్రసాదించుగాకా!. వారికి అర్థం చేసుకునే స్థోమతను కల్గించుగాకా!. ఖుర్ఆన్ కరీం విశిష్టతలను తెల్పుచూ హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ ఖుర్ఆన్ షరీఫ్‌లో రెండు అంశాలు మొదటి నుండి చివరి వరకు కొనసాగుతూనే వస్తున్నాయి. మొదటి వివేకంతో కూడిన నిదర్శనాలు. రెండవది ఆకాశ సంకేతాలు. ఈ రెండు అంశాలు ఫుర్ఖాన్ మజీద్‌లో రెండు మహోన్నత చెలిమల వలె కొనసాగుతూనే వస్తున్నాయి. ఒకటి మరొకదానితో మమేకమై, ఒకటి మరొక దానిపై ప్రభావాన్ని చూపుతూ వస్తున్నాయి. ”

(బరాహీనే అహ్మదియ్య, రూహానీఖజాయిన్ సంపుటి 1, పుట 81, అనుబంధం 4)

అనగా క్రమంగా ప్రస్తావించబడుతూనే ఉన్నాయి. రెండు సమానంగా ప్రస్తావించబడుతున్నాయి. రెండు కూడ ప్రభావితం చేస్తున్నాయి.

మరల ఇలా తెలిపారు. “ ఖుర్ఆన్ షరీఫ్ యొక్క ముఖ్యోద్దేశం జంతువు లక్షణాల నుండి మానవ లక్షణాల వరకు పరివర్తనం చేయుట. ఆ తరువాత మానవుని నుండి గుణవంతులుగా తీర్చిదిద్దుట. గుణవంతుల నుండి దైవ జనులుగా తీర్చిదిద్దుట. ” (ఇస్లామీ ఉసూల్‌కీ ఫిలాసఫీ, రూహానీ ఖజాయిన్ సంపుటి 10, పుట 329)

అరబ్ తెగలను చూసినచో ఈ లక్ష్యము నెరవేరినట్లుగా మనకు కనిపిస్తుంది. ఎంతో గొప్పగా నెరవేర్చడం జరిగింది. కొన్ని సంవత్సరాల క్రితం నాటి విషయం. స్వయముగా ఒక యూదుడే నాతో ఈ విషయాన్ని అన్నాడు. నేను ముసల్మానుడిని కాను. కాని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఒక సందేశహరుడిగా తప్పకుండా విశ్వసించుతాను. ఎందుకనగా ఆ కాలంలో అరబ్ పూర్తిగా అజ్ఞాన అంధాకారంలో ఉన్నది. కాని వారిలో ఒక విప్లవాత్మకముగా మార్పును తీసుకరావడం జరిగింది. కావున ఇలాంటి పని కేవలం ఒక ప్రవక్త మాత్రమే చేయగలడు. సాధారణ మానవులు ఎవరు కూడ ఈ పని చేయలేరు. చేయరుకూడ. కేవలం అల్లాహ్ తాలా యొక్క సహాయ సహకారాలు గలవారు మాత్రమే ఈ పనిని చేయగలరు.

హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ ఖుర్ఆన్ కరీంను చూసినచో ఆశ్చర్యమేస్తుంది. ఆ నిరక్ష్యరాస్యుడు కేవలం గ్రంథాన్ని, వివేకాన్ని మాత్రమే నేర్పించకుండా మనస్సును పవిత్రం చేసుకొను మార్గాలను కూడ తెలిపారు. ఎంతగా అనగా అయ్యదహుం బి రూహిన్ మిన్‌హు (అల్ ముజాదిలా:23) అనగా వారికి నా ఆదేశంతో సహాయం అందిస్తాడు. ఇక్కడ అక్కడి వరకు చేర్చాడు. ను చూడండి. శ్రద్ధతో చూడండి. ఖుర్ఆన్ కరీం రకరకాల స్వాభావం గల విద్యార్థులకు వారి వారి భావాల పరంగా నచ్చజెప్పుతుంది. సత్యము, సన్మార్గమును అన్వేషించు వారికి సంతృప్తిని ఇస్తుంది.”

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 122, ఎడిషన్ 1984)

హుజూర్ (అ) ఇలా తెలిపారు. “ నిజానికి ప్రతి ఒక్క దైవవాణి నమ్మకాన్ని కల్పించుటకే అవతరించినప్పటికి ఖుర్ఆన్ షరీఫ్ మాత్రం హద్దులను చెరిపివేసిన స్థాయికి నమ్మకాన్ని చేర్చింది. ” (బరాహీనే అహ్మదియ్య, రూహానీ ఖజాయిన్ సంపుటి 1, పుట 80, అనుబంధం సంఖ్య 4)

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz